TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 127 | ఎడిటర్ : ఎం. రమేష్ | ఆదివారం, ఏప్రిల్ 7, 2024 | పేజీలు : 08 | వెల రూ. 5.00/-

# జగనాసురుడిని అంతమొందించడమే లక్ష్యం

- ఇసుకాసురుడిని సంహరించేందుకు కలసి రావాలి
- రావణుడి అంతం కోసమే కలిసికట్టుగా పోరాడుతున్నాం
- కేంద్రంలో మళ్లీ ఎన్డీఏదే అధికారం
- రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపితో పొత్తులు
- పల్నాడు జగనఖం సభలో చందరబాబు వెల్లడి
- లావు శ్రీకృష్ణదేవరాయులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు




పల్నాడు,ఏప్రిల్6(పీపుల్స్ మోటివేషన్) :

రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిసి ముందుకెళ్తు న్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీని సీఎం జగన్ భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే అరాచకం.. దోచుకోవడం.. దాచుకోవడమేనని మండిపడ్డారు. 'ప్రజాగళం' యాత్రలో భాగంగా శనివారం గుంటూరు జిల్లాలోని పెదకూరపాడులో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు.

7

# హత్యకేసు నిందితుడికి టిక్కెట్ ఎలా ఇస్తారు

- బిజెపి దగా చేస్తున్నా ఎందుకు పట్టుకుని వేలాడుతున్నారు
- ముస్లింలను మోసం చేసిన .జగన్, చంద్రబాబు
- కడప ప్రచారంలో పిసిసి చీఫ్ షర్మిల



వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి సీఎం జగన్ టికెట్ ఎలా ఇస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం మాట్లాడారు. వివేకా కేసులో అవినాశ్‌ను సీబీఐ నిందితుడిగా తేల్చిందన్నారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని కోరారు. హత్య రాజకీయాలను ప్రోత్సహించే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీబీఐ నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారని ప్రశ్నించారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. కడప,ఏప్రిల్6(పీపుల్స్ మోటివేషన్) :

4

## విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ.. ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా..? అయితే రండి... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

పీపుల్స్ మోటివేషన్ తెలుగు దినపత్రికలో

నియోజకవర్గ ఇంచార్జ్‌లు మండల రిపోర్టర్‌లు కావలెను..

సంప్ర : 80086 22746

## చంద్రబాబు అంటే అబద్దాలు..

# మోసాలు.. కుట్రలు



- 14 ఏళ్ల కాలంలో ఒక్క మంచి పనయినా చేశారా
- మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే రకం బాబు
- పేదల పక్షాన మంచి చేస్తున్న నాకు..చెడుకు మధ్య పోటీ
- హామీలు నెరవేర్చిన జగన్‌నే ఆశీర్వదించండి
- నెల్లూరు జిల్లాలో మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు



నెల్లూరు,ఏప్రిల్6(పీపుల్స్ మోటివేషన్) :

అబద్ధాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఇది మంచికి, మోసానికి మధ్య జరుగుతున్న యుద్ధమని , మీరంతా సిద్ధామా అని సిఎం జగన్ అన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 9వ రోజు శనివారం సాయంత్రం నెల్లూరు జిల్లా కావలి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం అని, పెత్తందార్ల పక్షాన చంద్రబాబు ఉంటే, పేదల పక్షాన మీ బిడ్డ జగన్ ఉన్నాడని తెలిపారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. మోసం, అబద్దాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని అన్నారు. కావలిలో జన ప్రభంజనం కనిపిస్తోందని చెప్పారు. మోసగాళ్ల కూటమికి వ్యతిరేకంగా ఈ జిల్లా సిద్ధమంటోందని అన్నారు. విపక్షాల కుట్రలు, కుతంత్రాలు చేధించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు మోసం చేసే చంద్రబాబు, ప్రజలకు మధ్య యుద్ధమని జగన్ అన్నారు.

7

## ఆంధ్రప్రదేశ్ ఓపన్ స్కూల్ సొసైటీ

10th / INTER-ALL GROUPS (EM/TM)

A.P. OPEN SCHOOL SOCIETY

అర్హులు :
గ్రామ వాలంటీర్లు / ఆశా వర్కర్లు
డ్రైవింగ్ లైసెన్స్ / అంగన్‌వాడి జాబ్స్

అన్ని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించుటకు అర్హత కలదు.

- రెగ్యులర్ 10వ తరగతిలో 11 పేపర్లు పరీక్ష రాయాలి.
- కానీ ఓపెన్‌లో 5 పేపర్లు మాత్రమే పరీక్ష రాయాలి.
- రెగ్యులర్ 10వ తరగతిలో సమానమైన మరియు ఆంధ్రప్రదేశ్ ఓపెన్ సొసైటీ (గవర్నమెంట్) వారు అందిస్తున్న ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులు.
- ఈ సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు, ప్రమోషన్‌లకు మరియు ఇంటర్‌మీడియట్ చేరుటకు ఉపయోగపడును.
- సిలబస్ తక్కువ మరియు పాస్ కావడం సులభం.
- ఇంటర్ రెండు సంవత్సరాలు ఒకే సంవత్సరంలో ఖచ్చితంగా పాస్ అయ్యే అద్భుత అవకాశం.

DEGREE & P.G. DISTANCE EDUCATION

విద్యార్థులకు డైరెక్టుగా డిగ్రీ చదివే అవకాశం మరియు డిగ్రీ అయిన విద్యార్థులకు పి.జి. చేసుకొనుటకు అవకాశం.
ఈ సదవకాశాన్ని విద్యార్థులు / గవర్నమెంటు మరియు ప్రైవేటు ఉద్యోగస్తులు సద్వినియోగం చేసుకోవచ్చు.

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| BA | ALL GROUP | T/M |
| B.COM | GENERAL COMUTER | TM/EM |
| BBA | Bacherlor of Business Administration | |

| COURSE | MIDIUM |
|---|---|
| B.LISC | E/M |
| M.LISC | E/M |

| COURSE | MIDIUM |
|---|---|
| MBA | E/M |
| MCA | E/M |

| GROUP | COURSE | MEDIUM |
|---|---|---|
| MA | MHRM | E/M |
| | ENGLISH | E/M |
| | TELUGU | - |
| | HINDI | - |
| | HISTORY | T/M |
| | ECONOMICS | T/M |
| | POLITICAL SCIENCE | T/M |
| | SOCIOLOGY | T/M |
| | SANKRIT | - |
| M.Com | Banking Accountancy | E/M |
| MSW | Master of Social Work | E/M |

- MA : JOURNALISM AND MASS COMMUNICATION
- DIPLOMA IN FOOD PRODUCTION (EM)
- CERTIFICATE COURSE IN HIV COUNSELLING
- CERTIFICATE COURSE IN HOTEL & HOSPITAL HOUSE KEEPING

FOR DETAILS : 77991 46971

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation

# బలమైన విపక్షం కూడా అవసరమే!

ప్రజాస్వామ్యం బలంగా సాగాలంటే బలమైన ప్రతిపక్షం అవసరం. జాతీయ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలపడాలనుకుంటున్నా.. బలమైన నిర్ణయాలు తీసుకోవడం లేదు. బలంగా పోరాడడం లేదు. కనీసం ఇతర పక్షాలను కలుపుకుని పోవడంలోనూ వైఫల్యం కానవస్తోంది. ఇండియా కూటమిని బలంగా నిర్మించడం లోనూ విఫలమయ్యింది. దేశం ఎన్నో సవాళు ఎదుర్కొంటున్నా...ప్రతిపక్షాలు ఉమ్మడిగా మోడీ ప్రభుత్వాన్ని నిలదీయలేక పోతున్నాయి. ప్రభుత్వ విధానాలను నిగ్గదీయలేకపోతున్నాయి. ఈ ఎన్నికల్లో కూడా పోటీని ఇచ్చేలా కనపడడం లేదు. ఎందుకంటే నితీశ్ మళ్లీ ఎన్డీఏ గూటికి చేరగా, మమతా బెనర్జీ సైలెంట్‌గా ఉన్నారు. కేజ్రీవాల్ జైలుకు వెళ్లారు. లా చెప్పుకుంటూ పోతే పెద్దగా బలమైన కూటమిగా కాంగ్రెస్ కానరావడం లేదు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఆకర్శణీయమైన మేనిఫెస్టోను ప్రకటించింది. దీనిపై ప్రజలు ఎలా స్పందిస్తారన్నది చూడాలి. అయితే ప్రధాన సమస్యలను చర్చించడంలో కాంగ్రెస్ మేనిఫెస్టో కూడా విఫలం అయ్యింది. ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, జిఎస్టీ తదితర అంశాలపై స్పష్టత కానరావడం లేదు. మరోవైపు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నా, తన పాత్రను బలంగా నిర్వహిం చలేక పోతున్నది. మిగతా పార్టీలను కలుపుకుని అధికారపార్టీ ఆగడాలను అడ్డుకోలేకపోతున్నది. ప్రజలను అనేకానేక సమస్యలు వెన్నాడుతున్నాయి. ప్రజలు ప్రభుత్వ విధానాలతో నానాయాతన పడుతున్నారు. ప్రధానంగా పెట్రో ధరలు, గ్యాస్ ధరలు, నిత్యావసర ధరలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. నిజానికి సమస్యలపై చర్చించే విషయంలో ఉమ్మడిగా పోరాడలేక పోతున్నాయి. నిజానికి దేశంలో కాంగ్రెస్ పార్టీ దుస్థితి గురించి ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిది. బలపడాలన్న కాంక్ష కనిపించడం లేదు. ప్రజల పక్షాన పోరాడాలన్న తపన కానరావడం లేదు. ఒకరకంగా ప్రతిపక్ష పార్టీ బలంగా లేకపోవడం వల్ల మోడీ ఆడింది ఆటగా సాగుతోంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాల తర్వాత తాము మరింత బలపడ్డామని, 400 సీట్లు సునాయాసంగా గెలుస్తామన్న ధీమా మోడీకి ఏర్పడింది. దీంతో మోడీ ప్రభుత్వం ప్రతిపక్షాలను ఖాతరు చేయడం లేదు. వారు ఇచ్చే ఎలాంటి సూచనలను కూడా పరిగణించడం లేదు. ధాన్యం సేకరణపై జాతీయ విధానం కావాలని రైతులు పట్టుబట్టి పోరాడుతున్నా ఖాతరు చేయడం లేదు. దీనిని బట్టి రైతులపట్ల మోడీ ప్రభుత్వానికి ఏ మాత్రం ప్రేమ ఉందో గమనించవచ్చు. బిజెపి అగ్రనేతలకు, దానిని సమర్థిస్తున్న ఆర్‌ఎస్‌ఎస్ నేతలకు కూడా ఇదే ధీమా ఏర్పడింది. పెట్రోలియం ధరలు ఎడాపెడా పెంచడం ఇందుకు సంకేతం. అయితే మోదీ నుంచి ఇంకా ఎటువంటి కీలక నిర్ణయాలు వెలువడ నున్నాయా అని భయపడవలసి వస్తోంది. ప్రభుత్వరంగ సంస్థలు, బ్యాంకులు, బీమా సంస్థల ప్రైవేటీ కరణ,లేబర్ కోడ్‌ల అమలు, ప్రభుత్వ ఆస్తుల నగదీకరణతో పాటు మరిన్ని ఆర్థిక సంస్కరణల విషయంలో మరింత వేగంగా చర్యలు తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. సాగు చట్టాలను వెనక్కు తీసుకున్నా రైతుల గురించి ఆలోచించే దాఖలాలు కనిపించడం లేదు. కనీస మద్దతుధరకు విలువ లేకుండా పోతుంది. మద్దతు ధరల కోసం రైతులు ఆందోళన చేస్తున్నా పట్టించుకోలేదు. ఒంటరిగా పోరాడి నందున కాంగ్రెస్‌కు ఫలితం దక్కడం లేదు. ప్రధాన సమస్యలపై కలసికట్టుగా పోరాడేందుకు వ్యూహం పన్నడంలో రాహుల్, సోనియాలు పూర్తిగా విఫలం అవుతున్నారు. మోడీకి కూడా విపక్షాలు అంటే అలుసుగా మారింది. దేశం గురించి గొప్పలు చెప్పుకుంటున్న బిజెపి నేతలు కూడా ప్రజల సమస్యలపై చర్చించాలన్న ఇంగితాన్ని ప్రదర్శించడం లేదు. నేతలు ఎవరు కూడా మోడీకి భయపడి ఏమీ మాట్లాడడం లేదు. ఈ క్రమంలో దేశంలో రైతులు సమస్యలు ఎదుర్కొంటున్నారు. నిజానికి దేశంలో నేటికీ పంటల కొనుగోళ్లకు సంబంధించి ,మద్దతు ధరలకు సంబంధించి స్పష్టమైన విధానాలు లేవు. రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలను ఎలాగైనా కొనుగోలు చేసి...వాటిని ప్రజలకు చేర్చాలన్న విధానాలూ లేవు. పంటల కొనుగోళ్లకు సంబంధించి జాతీయవిధానం, ఆహారపంటల ఎగుమతుల విధానాలను అమలు చేయడం లేదని వ్యవసాయ నిపుణులు ఎప్పటినుంచో మొత్తుకుంటున్నారు. సమస్యలను ఎత్తి చూపడంలో విపక్షాలు విఫలం అవుతున్నాయి. దేశంలో విభిన్న వాతావరణ పరిస్థితులు..విభిన్న ఆహారపు అలవాట్లు ఉన్నందున.. ఏ ధాన్యం ఎక్కడ ఎంత అవసరమో ..దానికి అనుగుణంగా ఏ పంటలు అవసరమో కేంద్రం వద్ద ప్రణాళిక లేదు. సమస్యలపై సమగ్రంగా చర్చించాలన్న స్పృహ విపక్షాలకు లేదు. అధికారపక్షానికి అంతకకన్నా శ్రద్ధ లేదు. దేశంలో అనుత్పాదక రంగాలను పెంచి పోషిస్తూ.. దుబారా ఖర్చులు చేస్తున్నారు. వీటి గురించి ఎవరు కూడా నిలదీయడం లేదు. బ్యాంకులను ముంచినోళ్లను.. కంపెనీలు పెట్టి రుణాలు ఎగ్గొట్టినోళ్లను వెనకేసుకుని వస్తున్న మోడీ ప్రభుత్వం రైతులకు సంబంధించి ఆమోదయోగ్య విధానాలను మాత్రం రూపొందించడం లేదు. పంటల కొనుగోళ్లను రాష్ట్రాలకు వదిలేయడం వల్ల ధాన్య సేకరణ అన్నది ఇప్పటికీ ఓ మిధ్యగా మారింది. ఈ సమస్యలపై మోడీ దాటవేత ధోరణితో దేశం తీవ్ర సమస్యను ఎదుర్కోనుంది. అలాగే నిలదీ యకపోవడం వల్ల విపక్షాలు బలహీనంగా మారనున్నాయి. కాంగ్రెస్ ఈ అవకాశాలన్నీ వినియోగించు కోవడంలో పూర్తిగా విఫలం అయ్యిందనే చెప్పాలి. ఈ సమస్యలన్నీ ఎన్నికల ముందు చర్చించాల్సి ఉంది. అనేకానేక సమస్యలను ప్రస్తావించాల్సి ఉంది. విపక్షాలు కనీసం తమ ఎన్నికల ఎజెండాలో వీటిని పెట్టాలి. ప్రజలైనా ఆలోచన చేస్తారు. అప్పుడైన కొంత మేర అధికార బిజెపిలో కదలిక వస్తుందేమో చూడాలి.

# ఖమ్మంలో తేలని అభ్యర్థి

**కాంగ్రెస్ సీటు కోం నేతల్లో పోటీ**

**లెఫ్ట్ పార్టీలకు సీటు ఇచ్చే అవకాశం సున్నా**

**ఖమ్మం,ఏప్రిల్6(పీపుల్స్ మోటివేషన్) :**

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎవరన్నది తేలలేదు. అలాగే లెఫ్ట్ పార్టీలకు కూడా పొత్తులో ఇచ్చేందుకు కాంగ్రెస్ సిద్దంగా లేదు. దీంతో ఇక్కడ పోటీ రసకందాయంలో పడింది. అసెంబ్లీ ఎన్నికల్లా ఈ ఎన్నికల్లో పొత్తులు ఉంటాయా? ఉండవా అన్న చర్చ సాగుతోంది. పొత్తులు ఉంటాయిన అనుకుంటున్నా సిపిఎం మాత్రం ఒంటిరి పోరు చేస్తోంది. తెలంగాణలో వామపక్షాల పరిస్థితి ముందుగొయ్యి.. వెనక్కొస్తే నుయ్యి అన్నట్లు తయారైంది. వామపక్షాలకు ఒంటిరిగా పోటీ చేస్తే సీట్లు దక్కవని తేలిపోయింది. దీంతో పార్లమెంట్ ఎన్నికల వేళ ఏం చేయాలో తెలియక గందరగోళానికి గురవుతున్నాయి వామపక్షాలు. పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నా.. వామపక్షాల్లో క్లారిటీ కరువైంది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటాయా? లేక విడిగా పోటీ చేస్తాయా అనే దానిపై ఇంతవరకూ స్పష్టత రాలేదు. అయితే ఖమ్మం జిల్లాలో వామపక్ష పార్టీలకు కొంతమేర బలముంది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐ.. కాంగ్రెస్ పొత్తుపెట్టుకొనన్నాయి. కొత్తగూడెం నుంచి కూనం నేని సాంబశివరావు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో.. సీపీఐ కాంగ్రెస్‌తో సంబంధాలు కొనసాగిస్తూనే ఉంది. అటు సీపీఎం మాత్రం ఒంటరిగా పోటీ చేసి డిపాజిట్లు గల్లంతైంది. అప్పటినుంచి తటస్థంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌తో పొత్తులో పోటీ చేయాలని భావిస్తుంది. ఇప్పటికే ఆపార్టీ నేత సుముఖంగా ఉన్నట్లు చెప్పారు. అటు ఇండియా కూటమి.. ఇటు రాష్ట్రంలో పొత్తులో భాగంకావడంతో సీపీఐ మాత్రం 5 ఎంపీ సీట్లు ప్రతిపాదన పెట్టింది. సీపీఐ అభ్యర్థనకు కాంగ్రెస్ నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. ఇప్పటికే 17 లోక్‌సభ స్థానాల్లో 14 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం అభ్యర్థి ఎంపికలో తీవ్ర పోటీ ఉండటంతో పక్కనపెట్టింది. అదే ఖమ్మం సీటుపై వామపక్షాలు గంపెడు ఆశలు పెట్టుకున్నాయి. కాంగ్రెస్ ప్రతిపాదనలు పెట్టి రోజులు గుడుస్తున్నా.. కాంగ్రెస్ వైపు నుంచి ఎలాంటి స్పందన లేదు. కలిసొచ్చే పార్టీలతో ముందుకెళ్తామని చెబుతున్నప్పటికీ.. వామ పక్షాలకు సీట్లు ఇచ్చే ఆలోచన మాత్రం చేయడం లేదు. గతంలో ఖమ్మం నుంచి సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఎంపీగా ఎన్నికయ్యారు. ఆతర్వాత పొత్తులో వివిధ పార్టీలకు మద్దతు తెలుపుతూ వస్తున్నారు. గతంతో పోలిస్తే ఉనికిని కోల్పోతున్నారు. అందుకే ఇతర పార్టీలు వామ పక్షాలకు సీట్లు ఇచ్చే విషయంలో ఆలోచిస్తున్నాయి. అయితే అటు సీపీఐ, ఇటు సీపీఎంకు చెందిన ఇద్దరు కార్యదర్శులు ఖమ్మం జిల్లాకు చెందిన వారే కావడం.. పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత, కార్యాచరణపై స్తబ్దుగా ఉండడం కేడర్‌ని అయోమయానికి గురిచేస్తుంది.

# గాంధీ కుటుంబ కనుసన్నల్లోనే పార్టీ

- షాడో అధ్యక్షుడిగా నేతలను శాసిస్తున్న రాహుల్
- రాహుల్ సూచనలతోనే రానున్న ఎన్నికలపై వ్యూహం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

కాంగ్రెస్ పార్టీలో నాయకత్వం మారినా..పెత్తనం అంతా ఇప్పటికీ ఆ ముగ్గురి చేతుల్లోనే ఉంది. వారి కనుసన్నల్లోనే పార్టీ నడుస్తోంది. సోనియా,రాహుల్, ప్రియాంకలే నిర్దేశం చేస్తున్నారు. ఎందరు నేతలు ఉన్నా గాంధీ కుటుంబ సభ్యులకు మించిన నాయకులు కనపడడం లేదు. రాహుల్ స్థానంలో రాగలిగిన నాయకుడెవరూ కాంగ్రెస్‌లో కనపడడం లేదు. రానున్న రోజులన్నీ కాంగ్రెస్‌కు పరీక్షను నిలిపేవే. రాహుల్ పార్లమెంట్ ఎన్నికల పోరులో విజయం సాధించేందుకు ఎలా కష్టపడతారన్నదే ముఖ్యం. ఎందుకంటే ఇప్పటి వరకు అన్నాచెల్లెళ్లు పెద్దగా సాధించేందేమీ లేదు. అలాగే వారు సాధిస్తారన్న ఆశలు కూడా లేవు. ఇకపోతే వీరిని కాదని సోనియా ఎలాంటి నిర్ణయం తీసుకునేలా లేరు. మరీ ముఖ్యంగా అధికారం దక్కితే రాహుల్‌కే పగ్గాలు కట్టబెట్టాలన్నది సోనియా వ్యూహంగా ఉంది. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ తన సత్తానిరూపించుకోవాల్సి ఉన్నది. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎక్కడా పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కర్నాటక, ఆ తరవాత తెలంగాణలో అధికారం దక్కడంతో కొంత ఊరట లభించింది. ప్రియాంకకు పగ్గాలు అప్పగిస్తే ఏమైనా అదృష్టం మారుతుందా అని కూడా కొందరు ఆలోచన చేస్తున్నారు. కాంగ్రెస్‌ను తుడిచిపెడితే బిజెపికి దేశంలో ఇక తిరుగుండదు. ఆ తర్వాత భారత రాజకీయాలు పూర్తిగా బిజెపి చేతుల్లోకి మారుతాయి. ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ కూడా పూర్తిగా కనుమరుగు కానుంది. కాంగ్రెస్ కనుమరుగు అయితే ప్రాంతీయ పార్టీలను బలిచక్రవర్తిలా తొక్కేయాలని మోడీ చూస్తారు. వివిధ పద్ధతులతో మోదీ ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యూహం కారణంగా కాంగ్రెస్ గింగిరాలు కొట్టుకుంటోంది. ఐటి శాఖ నోటీసులు, అకౌంట్లు సీజ్ చేయడం, జరిమానాలు విధించడం అంతా ఓ పద్దతి ప్రకారం సాగుతున్నాయి. కాంగ్రెస్ విముక్త భారత్ అన్న నినాదం పూర్తిగా సాకారం అయ్యే దిశగా భారత రాజకీయాలు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పూర్తిగా అంతమయితే ప్రాంతీయ పార్టీలను తుడిచిపెట్టడం బిజెపికి పెద్ద విషయం కాకపోవచ్చు. ఎందుకంటే ప్రాంతీయ పార్టీలన్నీ అవినీతి ఊబిలో కూరుకుని పోయాయి. ఈ అవినీతే అస్త్రంగా మోడీ వాటిని దునుమడే అవకాశం ఉంది. బలమైన ప్రతిపక్షం లేకుంటే నిరంకుశ విధానాలు అవలంబించేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయి. అది దేశానికి క్షేమకరం కాదు. కాంగ్రెస్ పునరుద్ధరణ కాంగ్రెస్‌కు మాత్రమే ముఖ్యం కాదు, మొత్తం ప్రజాస్వామ్యానికి, మన సమాజానికి కూడా ఎంతో ముఖ్యం అని గుర్తించాలి. కాంగ్రెస్ జీవన్మరణ సమస్య నెదుర్కొంటున్నదని స్పష్టంగా తెలుసు. ప్రత్యర్థి చేతుల్లో ఓడిపోడం కంటే శాయశక్తులా పోరాడి కనీసం జీవించేందుకు ప్రయత్నించక తప్పనిసరి పరిస్థితిలో కాంగ్రెస్ ఉన్నది. ఇక ప్రస్తుతం ఓ ఎంపిగా మాత్రమే ఉన్న రాహుల్ షాడో అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రాహుల్ నాయకత్వాన్ని ప్రశ్నించగల ధైర్యం కాంగ్రెస్ పార్టీలో ఎవరికీ లేదు. అయినా ఆయన భారత్ జోడో యాత్ర తరవాత పరిస్థితి మారుతోంది. క్రమంగా కాంగ్రెస్ పట్ల ప్రజల్లో కూడా ఆదరణ పెరుగుతోంది. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ రాహిత్యాన్ని ఉల్లఘించినా పెద్దగా పట్టింపు ఉండదు. రెండు రకాలుగా నేతలను కాంగ్రెస్ అధిష్టానం పోషించడం అనాదిగా వస్తోంది. అందుకే అది అరాచక పార్టీగా పేరొందింది. అసమ్మతి లేకుండా గట్టిగా హెచ్చరికలు చేసిన దాఖలాలు లేదు. తెలంగాణలో ఇప్పుడు పిసిసి చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు కూడా ఆ బాధ తప్పడం లేదు. కాంగ్రెస్‌లో అసమ్మతి నడిపడం ద్వారా నేతగా బలపడాలన్నదే కొందరి లక్ష్యంగా ఉంటుంది. తాజా పరిణామాలతో పార్టీలో నాయకులు అందరినీ కలుపుకుని విజయం వైపు నడిపించాలన్న ఆలోచనలో రాహుల్ ఉన్నట్లుగా ఉంది.దాని గురించి ఆ పార్టీ నాయకులు ఆలోచించాల్సి ఉన్నది. ఇందుకు అవసరమైన విశ్వసనీయమైన సమిష్టి నాయకత్వ బృందం ఏర్పర్చుకోవాల్సిన అవసరం ఉన్నది. రాష్ట్రాల్లో అసమ్మతి నేతలు చెలరేగకుండా చూసుకోవాలి. ముందు పార్టీలో చిల్లర రాజకీయాలను తగ్గించుకోవాలి. కలసికట్టుగా పోరాడాలన్న కార్యాచరణ సిద్ధం చేసుకోవాలి. అప్పుడే కాంగ్రెస్ కొంతయినా ప్రభావం చూపగలదు.



# 94శాలం మందికి పెన్షన్ పంపిణీ

- పెన్షన్ పంపిణీలో నేతల రాజకీయాలు
- స్వార్థపూరిత చర్యలకే ప్రాధాన్యం

**అమరావతి, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నాటికి సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ 94 శాతం లబ్దిదారులకు అందజేశామని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇందుకు సంబంధించి రూ.1,847.52 కోట్లు నగదును పింఛనుదారులకు అందజేశామన్నారు. శనివారం ఉదయం 7 గంటల నుంచి పింఛనుదారులకు వారి ఇళ్ల వద్దకే వెళ్లి పంపిణీ చేయాలని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు పింఛన్ల పంపిణీ పక్రియను 100 శాతం పూర్తి చేయాలన్నారు. ఇదిలావుంటే రాష్ట్రంలోని అధికార ప్రతిపక్ష పార్టీలు పింఛనుదార్లను తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడందారుణం.. ఽాష్ట్రంలో ప్రతి అంశాన్నీ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం అటు ఎన్‌డిఎ కూటమి, ఇటు వైఎస్‌ఆర్‌సిపిలకు నిత్యకృత్యంగా ఉంది. రాజకీయ పార్టీలు ప్రజల ప్రయోజనాలు రక్షించాలి తప్ప తమ స్వార్ధ ప్రయోజనాల కోసం ఈ విధంగా వాడుకోవడం తగని పని. మిగిలిన లబ్దిదార్లకు పింఛన్లు ఇంటివద్దనే అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలి. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నందున అప్పటి వరకు ఎన్నికల కోడ్ అమలులో వుంటుంది కనుక వచ్చే రెండు నెలల పింఛన్లు అందరు లబ్దిదార్లకు ఇంటివద్దనే అందజేసేందుకు నిర్ణయించాలి. అందుకు ఎన్నికల కమిషన్‌తో సహా ఏయే సంస్థల అనుమతులు, సమ్మతులు అవసరమో వాటిని ఇప్పుడే పొందాలి. పేదలు మళ్లీ మళ్లీ బాధలనుభవించే పరిస్థితి రాకూడదు. పింఛను తీసుకుందామని పండు ముదుసలులు మండుటెండల్లో క్యూ లైన్లలో నిలబడి ఆ సొమ్ము పొందకుండానే రాష్ట్రంలో ఏడుగురు తనువు చాలించడం అత్యంత విచారకరం. ప్రతి నెలా ఒకటో తారీఖున లబ్దిదార్ల ఇంటివద్దకే పింఛను సొమ్మును గడచిన నాలుగేళ్లకు పైగా గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్లు అందజేస్తూవున్నారు. ఎన్నికల కోడ్ అమలులో వున్నందున వలంటీర్లు పింఛన్లు పంపిణీ చేయరాదంటూ సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంస్థ రాష్ట్ర హైకోర్టు లో వ్యాజ్యం దాఖలు చేయడంతో ఈ సమస్య ముందుకొచ్చింది. పింఛను వలంటీర్లు కాకుండా ప్రభుత్వోద్యోగులే అందజేయాలని ఎన్నికల కమిషన్ మార్చి 30న ఉత్తర్వులిచ్చింది. సచివాలయ ఉద్యోగులతోనే వికలాంగులు, అనారోగ్యంతో వున్నవారు, వీల్‌ఛైర్‌కు పరిమితమైనవారు వగైరాలకు ఇంటివద్దనే అందజేస్తామని మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లి సొమ్ము తీసుకోవాలని ప్రభుత్వం ప్రకటించింది. నాలుగేళ్లకు పైగా ఇంటివద్దనే పింఛను పొందుతున్న పేదలు మండుటెండలో సచివాలయాలవద్ద రోజుల తరబడి పడిగాపులు పడవలసిరావడం బాధాకరం. ఆ రెండు పార్టీల ప్రయోజనాల కోసం మంట రాజేసి వికలాంగులు, వృద్ధులు మహిళలను సమిధలు గావించడం దారుణం. గ్రామాల్లో సచివాలయ, పంచాయతీరాజ్ శాఖ ఉద్యోగులు, పట్టణాల్లో మునిసిపల్ ఇంకా ఇతర శాఖల ఉద్యోగులు తగినంత సంఖ్యలో ఉన్నారు. వారికి బాధ్యతనిచ్చి వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేసే స్కీం వర్కర్ల సహాయం తీసుకుంటే లబ్దిదార్ల ఇంటికి వెళ్లి పింఛన్లు ఒక్క రోజులోనే అందజేయవచ్చు. కానీ ప్రభుత్వం అలాగాకుండా కేవలం వికలాంగులు, రోగులకే ఇంటివద్ద పింఛనులనీ మిగతా వారంతా సచివాలయాలకు వెళ్లవలసిందేనని నిర్ణయించింది. దాంతో వృద్ధులు ఎండల్లో కష్టాలు పడడం, కొందరు ఆసుపత్రులపాలు కాగా ఏడుగురు మరణించారు. ఆయా సచివాలయాల పరిధిలో చెల్లించవలసిన సొమ్ము కూడా సంబంధిత ఉద్యోగుల ఖాతాలకు సకాలంలో జమ కాకపోవడం, అయినచోట కూడా అవసరమైనంత కాకుండా కొంత కొరవ పడడం మరిన్ని ఇబ్బందులకు కారణమైంది. మొత్తంగా చూస్తే హైకోర్టు ఉత్తర్వులిచ్చిన వెంటనే తగు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నది స్పష్టం. ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్దిదార్ల ఇంటివద్దకు చేర్చడం గ్రామ/ వార్డు సచివాలయ వలంటీర్ల ప్రధాన బాధ్యత. పథకాలకయ్యే ఖర్చు, వలంటీర్ల పారితోషికం అంతా సర్కారు ఖజానాదే. ప్రభుత్వాన్ని ఏ పార్టీ నడిపినా వలంటీర్ వ్యవస్థ తటస్థంగా, పక్షపాత రహితంగా ఉండాలి. కాని ప్రభుత్వం ఆది నుండీ వారిని రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం తగని పని. ప్రభుత్వంలో భాగమైన వలంటీర్ల వ్యవస్థను తటస్థంగా ఉంచేలా ఇప్పటికైనా తగు చర్యలు చేపట్టడం అవసరం. రెండు ప్రధాన పక్షాలూ వలంటీర్ల వ్యవస్థను కొనసాగిస్తా మనే చెబుతున్నాయి కనుక భవిష్యత్తులో అది పటిష్టంగా అమలు కావాలంటే తటస్థ స్వభావం ఒక తప్పనిసరి లక్షణంగా ఉండాలి.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । ఏప్రిల్ । 7 । 2024



# అంత్యోదయమే లక్ష్యంగా, ప్రజా సంక్షేమం ధ్యేయంగా ఏర్పడిన బిజెపికి 44వ ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు

**బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున**

సరిగ్గా 44 సంవత్సరాల క్రితం ఏకాత్మ మానవతావాదం, అంత్యోదయ సిద్ధాంతము అనే పునాదులతో ఏర్పడి, దేశాభివృద్ధికి, ప్రజా సంక్షేమం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ, అంచలంచెలుగా ప్రపంచములోనే అతి పెద్ద రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఎదిగింది. బిజెపి యువ నాయకులు కొట్టె మల్లికార్జున మీడియాతో మాట్లాడుతూ శ్యాంప్రసాద్ ముఖర్జీ, దీన్ దయాళ్ ఉపాధ్యాయ జీ చూపిన బాటలోనే, అటల్ బిహారీ వాజపేయి, ఎల్ కె అద్వానీ సారథ్యంలో 1980 ఏప్రిల్ 6 వ తేదిన భారతీయ జనతా పార్టీ ఏర్పడింది. నాటి 1980 నుండి నేటి 2024 వరకూ ప్రజా సంక్షేమం కోసం, పేద ప్రజలకు న్యాయం జరిగేలా అంత్యోదయ సిద్ధాంతముతో పని చేసుకుంటూ పోతూ, ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో జేపీ నడ్డా ఆధ్వర్యంలో విశ్వ గురు స్థానంలోకి చేరే దిశగా అడుగులు వేసేలా పరిపాలనా కొనసాగుతుంది. భారత దేశాన్ని విశ్వగురు స్థానంలో నిలబెట్టాలని బిజెపి కేంద్ర నాయకత్వంతో పాటు, ఇతర రాష్ట్రాల బిజెపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరిది ఇదే కోరిక. బిజెపి కోసం అహర్నిశలు శ్రమించి ,పేద ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న ప్రతి ఒక్క కార్యకర్తను సైనికులుగా అభివర్ణిస్తూ, అలాగే భరతజాతి పునర్నిర్మాణానికి తమ వంతు బాధ్యతను నిర్వహిస్తున్న యువతీ, యువకులు సామాన్య చక్రవర్తులు అని కొట్టె



మల్లికార్జున మీడియా తో పేర్కొన్నారు. అలాగే 1984లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో 2 సీట్లతో మొదలైన బిజెపి ప్రస్థానం అంచలంచెలుగా ఎదుగుతూ 2019 ఎన్నికలలో 303 సీట్లతో రెండవ సారి అధికారాన్ని ప్రధాని నరేంద్ర మోడీ సారథ్యంలో చేపట్టి కాంగ్రెస్ పార్టీకి ప్రతి పక్ష హెూదా కూడా దక్కనివ్వకుండా ఎన్నో సాహసోపేత నిర్ణయాలు తీసుకుని ప్రపంచ దేశాలు సైతం భారత దేశం వైపు చూసేలా పరిపాలన విధానాలను అమలు చేశారని



తెలిపారు. 2024 ఎన్నికల్లో 400 సీట్లు కైవసం చేసుకొని ముచ్చటగా మూడోసారి ప్రధాని పీఠాన్ని నరేంద్ర మోడీ జీ చేపట్టనున్నారు అని పేర్కొంటూ, భారతీయులంతా ఓకె తాటి మీదకు వచ్చి రాజ్యాంగం కల్పించిన వజ్రాయుధం అయిన ఓటును బిజెపికి వేసి భారత దేశము విశ్వగురువు స్థానంలోకి చేరుకునేలా బిజెపిని ఆదరించాలని మీడియా వేదికగా ప్రజల్ని కోరారు.

# శాంతిగా, స్వేచ్ఛగా, న్యాయంగా ఎన్నికలను నిర్వహించే బాధ్యత డిఇఓలు, ఎస్పీలదే







- **ఓర్పుతో వ్యవహరిస్తూ అవగాహనతో సమస్యలపై తక్షణమే స్పందించి పరిష్కరించండి**
- **నగదు జప్తు విషయంలో సాధారణ పౌరులకు ఎటువంటి ఇబ్బందులు కలిగించవద్దు**
- **నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలి, రాష్ట్ర మంతా ఒకే ఎస్.ఓ.పి అమలుకు చర్యలు**
- **ఇసిఐ నుండి సరైన వివరణ వచ్చేలోపు ఇంటింటి ప్రచారానికి ముందస్తు సమాచారం ఇస్తే చాలు**
- **రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా**

**కర్నూలు, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రంలో త్వరలో జరుగనున్న సాధారణ ఎన్నికలను శాంతియుతంగా, స్వేచ్ఛగా మరియు న్యాయబద్ధంగా నిర్వహించాల్సిన బాధ్యత జిల్లా ఎన్నికల అధికారులు మరియు ఎస్పీలపైనే ఉంటుందని అందుకుగాను ఇరువురూ సమన్వయము, ఓర్పుతో వ్యవహరిస్తూ సమస్యలపై సమగ్ర అవగాహనలతో తక్షణమే స్పందిస్తూ పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా పేర్కొన్నారు. శనివారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, పోలీస్ సూపరింటెండెట్లు, పోలీస్ కమిషనర్లతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు చేస్తున్న ఏర్పాట్లు, తీసుకుంటున్న చర్యలు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పటిష్టంగా అమలుపర్చే అంశాలపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో ఎటువంటి హింసకు, రీపోలింగ్ కు తావులేకుండా పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టాలన్నారు. గంజాయి, లిక్కర్, నగదు, ఉచితాల అక్రమ రవాణాపై పటిష్టమైన నిఘా ఉంచాలని, రాష్ట్రాల సరిహద్దులు, జిల్లాల సరిహద్దుల్లో ఉండే చెక్ పోస్ట్ లో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. గోవా, హర్యానా నుండి అక్రమంగా లిక్కర్ రాష్ట్రంలోకి రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, వ్యక్తులు రూ.50 వేలకు మించి నగదు కలిగి ఉంటే వెంటనే జప్తుచేయాలని, వ్యాపారులు, సాదారణ పౌరుల విషయంలో ఆచితూచి అడుగువేయాలని, వారిని ఎటువంటి ఇబ్బందులకు గురిచేయవద్దన్నారు. నగదు జప్తు కేసులను 24 గంటల్లోనే పరిష్కరించాలని, ఇందుకై రాష్ట్ర మంతా ఒకే విదానాన్ని అనుసరించేలా త్వరలో ఎస్.ఓ.పి.ని రూపొందించి కమ్యునికేట్ చేయనున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇంటింటి ప్రచారానికై ముందస్తుగా పొందాల్సిన అనుమతి విషయంలో తగిన వివరణకై భారత ఎన్నికల సంఘానికి ప్రతిపాదనలు పంపడమైనదని, అయితే ఈ అంశంలో తగిన వివరణ అందేలోపు ఇంటింటి ప్రచారానికి సంబందించి ముందస్తు సమాచారాన్ని సంబందిత ఆర్.ఓ.కు మరియు సంబందిత పోలీస్ స్టేషన్ కు ఇస్తే చాలు అనే విషయాన్ని అన్ని రాజకీయ పార్టీలకు తెలియజేయాలని సూచించారు. భారత ఎన్నికల సంఘం రాష్ట్రానికి ముగ్గురు ప్రత్యేక పరిశీలకులను నియమించిందని, వీరే ఎన్నికల సంఘానిక కళ్లు, చెవులు వంటి వారని, వీరు నేరుగా ప్రధాన ఎన్నికల కమీషనర్ నేతృత్వంలో పనిచేస్తుంటారన్నారు. ప్రత్యేక సాధారణ పరిశీలకులు, ప్రత్యేక వ్యయ పరిశీలకు ఇప్పటికే రాష్ట్రంలో పలు ప్రాంతాల్లో పర్యటించారన్నారు. రాష్ట్రంలో చేస్తున్న ఎన్నికల ఏర్పాట్లు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు విషయంలో వీరు సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన ఫిర్యాదులపై తక్షణమే చర్యలు చేపట్టాలని, తమ కార్యాలయం నుండి పంపించే ఫిర్యాదులపై జిల్లా స్థాయిలోనే సమగ్రమైన విచారణ జరిపి చర్యలు తీసుకున్న తదుపరి మాత్రమే నివేదిక పంపాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ డా.జి.సృజన, జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

# తుక్కుగూడ సభలో కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల

**హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

తెలంగాణలో అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది. గత ఏడాది సెప్టెంబర్ లో 6 గ్యారంటీలు ప్రకటించిన తుక్కుగూడలోనే కాంగ్రెస్ మరో సభ నిర్వహిస్తోంది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి కాంగ్రెస్ మేనిఫెస్టో విడుదల చేసేందుకు అంతా సిద్ధం చేశారు. కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ ఢిల్లీ నుంచి విమానంలో శంషాబాద్ చేరుకున్నారు. ఎయిర్ పోర్ట్ నుంచి బయలుదేరి కాంగ్రెస్ తుక్కుగూడలో నిర్వహిస్తోన్న జన జాతర సభకు రాహుల్ గాంధీ హాజరయ్యారు. తుక్కుగూడ వేదికగా రాహుల్ గాంధీ తెలంగాణలో లోక్ సభ ఎన్నికలకు శంఖారావం పూరించారు. సార్వత్రిక ఎన్నికల కోసం కాంగ్రెస్ మేనిఫెస్టోను రాహుల్ గాంధీ విడుదల చేశారు. ఇందులో రాష్ట్రానికి సంబంధించి 23 అంశాలను పేర్కొన్నారు. తెలుగులో వీటిని ముద్రించారు. సిఎం రేవంత్ రెడ్డి, మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్, శ్రీధర్ బాబు తదితరుల సమక్షంలో దీనిని విడుదల చేశారు. తుక్కుగూడ సభకు భారీగా జనం హాజరయ్యారు.

# యువతకు ఉపాధి కల్పించడమే టిడిపి లక్ష్యం- గౌరు చరితారెడ్డి



**కల్లూరు/పాణ్యం, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్):-**

కల్లూరు పట్టణంలోని 19 వ వార్డులో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో శనివారం శంఖారావం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గ సమన్వయకర్త గౌరు చరిత రెడ్డి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించాలని తెలుగుదేశం ప్రభుత్వ లక్ష్యమని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్, వాణిజ్య విభాగం అధ్యక్షులు బ్రాహ్మణపల్లె నాగిరెడ్డి, రాయలసీమ విద్యార్థి విభాగం అధ్యక్షులు శ్రీరాములు, తెలుగుదేశం జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 44వ అవిర్భవా దినోత్సవ వేడుకలు



**నర్సంపేట, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్):-**

శనివారం రోజున భారతీయ జనతా పార్టీ నర్సంపేట బూత్ నెంబర్ 168వ ఆధ్వర్యంలో 44వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనత పార్టీ జెండాను ఆవిష్కరించిన నర్సంపేట నియోజకవర్గ నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి. ఈ సందర్భంగా బీజేపీ నర్సంపేట పార్టీ కుటుంబ సభ్యులందరికీ 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు బూత్ స్వశక్తీకరణలో కార్యక్రమంలో భాగంగా బూత్ నెంబర్ 168 లో నిర్వహించిన టిఫిన్ బైటెక్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ.. ప్రతి ఒక్క బూత్ అధ్యక్షుడు కూడా తమ తమ బూత్ లలో 51% ఓట్లు బీజేపీ పార్టీకి వచ్చే దిశగా పని చేయాలనీ కోరారు. ఈసారి జరిగే పార్లమెంట్ ఎలక్షన్లలో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థిని నర్సంపేట నుండి అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు.ఇట్టి కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు,కౌన్సిలర్లు మినుముల రాజు, గోల్యా నాయక్, వీరన్న,బీజేపీ నర్సంపేట పట్టణ ప్రధాన కార్యదర్శులు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, ఠాగూర్ శివాన్షన్ సింగ్, మల్యాల సాంబమూర్తి, కందికొండ శ్రీనివాస్, వల్లాజి నరేందర్, సామల ప్రవీణ్ కుమార్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు తౌటం నిశాంత్ సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్, చిలుక కుమార్ ,బోర్రి మొగిలి, రాపోలు కిట్టు యువమోర్చా నర్సంపేట పట్టణ అధ్యక్షులు అచ్చ దయాకర్ ప్రధాన కార్యదర్శి భవాని శంకర్, కొంకిస విగ్నేష్ గౌడ్, చిలువేరు అన్వేష్, తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి మాదాపూర్ ఎస్సై పట్టివేత

- **లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కిన పోలీస్**

**హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

లంచం తీసుకుంటూ మాదాపూర్ ఎస్సై రంజిత్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఈ కేసులో స్టేషన్ రైటర్ విక్రమ్‌ను కూడా అనిశా అధికారులు విచారిస్తున్నారు. మాదాపూర్ సాయినగర్‌లో లక్ష్మణ్ నాయక్ అనే వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టాడు. అయితే, తన స్థలంలో ఇల్లు కడుతున్నాడంటూ ఆయనపై సుధ అనే మహిళ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన ఎస్సై రంజిత్.. ఆయన్ని పోలీస్‌స్టేషన్‌కు రావాలని ఫోన్ చేశారు. రూ. లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు. తన స్థలంలో ఇల్లు కట్టుకుంటే డబ్బులెందుకు ఇవ్వాలని లక్ష్మణ్ ఎదురు ప్రశ్నించారు. ఇవ్వకపోతే.. కూతురు, అల్లుడిపై కేసు నమోదు చేస్తామని ఆయన్ని బెదిరించారు. రూ.20 వేలు మాత్రమే ఇస్తానని చెప్పిన లక్ష్మణ్.. ఇదే విషయంపై అనిశా అధికారులకు ఫిర్యాదు చేశారు. గత రెండు రోజులుగా పోలీస్ స్టేషన్ సిబ్బందిపై నిఘా ఉంచిన అనిశా... లక్ష్మణ్ డబ్బులిస్తుండగా.. రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## ఘోర రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**పెబ్బేరు, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్ న్యూస్):-**





హైదరాబాద్ బెంగళూరు హైవే పై పెబ్బేరు మండల రంగాపూర్ శివారు సమీపంలో హైదరాబాదు నుంచి కర్ణాటక కు వెళ్తున్న యువకుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాల్లోకెళితే... కర్ణాటక బళ్లారి ప్రాంతానికి చెందిన సంగయ్య కొడుకు వినాయక (25 సంవత్సరాలు) హైదరాబాదులోని జెన్ ఫ్యాక్ట్ కంపెనీలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. శనివారం రోజు ఉగాది పండుగ నిమిత్తం సెలవులకు ఊరికి బయలుదేరాడు. హైదరాబాద్-బెంగళూరు 44-ఎన్హెచ్ హైవే పై పెబ్బేరు మండల రంగాపూర్ శివారు సమీపంలో బైకు అదుపుతప్పి పడిపోయాడు. అతను తలకు హెల్మెట్ పెట్టుకున్న కూడా దురదృష్టవషత్తు గుర్తుతెలియని వాహనం అతని తలపై నుంచి వెళ్లడంతో అక్కడిక్కడ చనిపోవడం జరిగింది. ఈ ఘటన మధ్యాహ్నం 1:44 గంటల సమయంలో సంభవించిందని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనకు కారణమైన వాహనం కోసం వెతుకుతున్నామని తెలిపారు.

## బిజెపిది ప్రజావ్యతిరేక విధానం

- ప్రజల మౌళిక వసతులు పట్టించుకోని ప్రభుత్వం
- ఉపాధి కూలీలకు పనిప్రాంతాల్లో రక్షణ కల్పించాలి
- సిపిఎం సీనియర్ నాయకులు గపూర్ డిమాండ్

**కర్నూలు, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

దేశంలో రోజురోజుకు ఫాసిజం పెరుగుతోందని సిపిఎం సీనియర్ నాయకులు గపూర్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడు తోందని చెప్పారు. మార్క్సిజాన్ని ముందుకు తీసుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు.కేంద్రంలోని బిజెపి మతోన్మాద శక్తుల మనువాద పాలన, ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్లకు జాతి సంపదను అప్పచెప్పే విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఇకపోతే ఉపాధి కార్మికులను ఆదుకోవాలని అన్నారు. ఎండల తీవ్రత దృష్ట్యా వారికి కనీస వసతులు కల్పించాలని అన్నారు. ఏప్రిల్ మొదటి వారంలోనే ఎండలు ప్రతాపం చూపుతున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరాయి. ఈ ఎండలతో ఉపాధి కార్మికులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వేసవి నేపథ్యంలో గతంలో ఫిబ్రవరి నెల నుంచి జూన్ వరకు ప్రతి ఏటా ప్రత్యేక అలవెన్సులు ఇచ్చేవారు. ఫిబ్రవరిలో 20 శాతం, మార్చి నుంచి మే వరకు 30 శాతం, జూన్‌లో 20 శాతం వేసవి భత్యం అందించే వారు. ఎన్ఐసి సర్వర్ ద్వారా పనులు కేటాయించడంతో వేసవి భత్యాన్ని తొలగించారు. గతంలో ప్రతిరోజూ ఒక్కో కార్మికుడికి రెండు లీటర్ల తాగునీటి కోసం రూ.5 వేతనంతో పాటు ఇచ్చేవారు. ఇప్పుడా పరిస్థితి లేదని కార్మికులు తెలిపారు. తట్టకు రూ.3, గునపానికి రూ.5 ఇవ్వడం కూడా నిలిపివేశారని చెబుతున్నారు. ఒఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని అధికారులు చెబుతున్నా క్షేత్ర స్థాయిలో మాత్రం పూర్తిగా అందట్లేదు. కొలతలు, నిబంధనల ప్రకారం పని చేస్తే ఇప్పటి వరకు రోజుకు రూ.272 వేతనం ఇచ్చేవారు. ఈ నెల 1 నుంచి రూ.28 పెంచుతూ ప్రభుత్వం జిఒ జారీ చేసింది. దీంతో రోజూ వారీ వేతనం రూ.300కి పెరిగింది. అయితే, పని ప్రదేశంలో కనీస వసతులను కల్పించడం ప్రభుత్వం మరిచిందని పలువురు ఉపాధి కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పనులు చేస్తున్న కార్మికులను వసతుల గురించి ఆరా తీయగా నీడ కోసం కనీసం టెంట్లు కూడా లేవు. మండుటెండలో పనులు చేయాల్సి వస్తోందని ఉపాధి కార్మికులు వాపోయారు. ప్రథమ చికిత్స కిట్లు ఉన్నప్పటికీ మందులు ఉండడం లేదని వివరించారు. రెక్కాడితేనేగాని డొక్కాడని పరిస్థితి వీరిది. ఎండలున్నప్పటికీ పొట్టకూటి కోసం ఉపాధి పనులకు వెళ్లాల్సి వస్తోంది. టెంట్లుగానీ, తాగునీటి సౌకర్యంగానీ కల్పించడం లేదు. ఇంటి నుంచే తాగునీటిని పట్టుకెళ్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే మందులు కూడా ఇవ్వడం లేదు. పని ప్రదేశాల్లో వారికి రోణ కల్పించాలని గపూర్ కోరారు.

# కాంగ్రెస్ పాలనలో కుడా కష్టాలు తప్పవా....?

- ఇందిరమ్మ పాలనలో ఇదేమి కర్మ......
- ప్రజా పాలనలో కుడా ప్రజల కష్టాలు తిరవా.....
- దాహంలో గ్రామం అధికార పార్టీ మౌనం.......?

**చెన్నారావుపేట, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్):-**

గ్రామాల్లో తాగు నీటి కోసం ప్రజల అవస్థలు నాడు ఓట్ల కోసం అరచేతిల స్వర్గం చూపించారు. అష్టకష్టాలు పెడుతున్నారు. ఓట్లేసి గెలిపించుకున్న పాలకులేమో ప్రజా సమస్యలపై యాదిమరుస్తున్నారు, వచ్చే లోకసభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి సరైన గుణపాఠం చెప్పాలి ఆని బిజెపి నాయకులు నూకల కృష్ణ యాదవ్ అన్నారు.ఎండాకాలం ఆరంభంలోనే నీళ్ల కష్టాలు ప్రారంభమయ్యాయని బిజెపి నాయకుల నూకల కృష్ణ యాదవ్ మండల కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన అన్నారు. వేసవిలో నీటి కొరత ఉంటుందని తెలిసినా కూడా ప్రజాప్రతినిధులు అధికారులు ఏమాత్రం పట్టించుకోకపోవడం వల్ల ప్రజలు నీటి సమస్యతో తీవ్రంగా కొట్టుమిట్టాడుతున్నారని గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ఎవరిని అడగాలో తెలియని పరిస్థితి ప్రజలకు ఎదురైందని అధికారులేమో ఏ మాత్రం ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానిక ఎమ్మెల్యే మాత్రం నీటి సమస్య పై ఏమాత్రం సమీక్షగాని నిర్వహించకపోవడం దురదృష్టకరమన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపెట్టి ఓట్లు దండుకుని ఇప్పుడు ఎవరు పత్తకు లేకుండా పోయారు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా సమస్యలు పట్టవని ప్రజలకు కరువు అని అన్నారు.వచ్చే లోకసభ ఎన్నికల్లో మరోసారి బూటకపు హామీలతో ప్రజలను మోసం చేయాలని చూస్తున్నారు ఆని ఇది ప్రజలు గమనించి ఈసారి జరగబోయే లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించాలని ఆయన అన్నారు.



## ఉండి టిక్కెట్ ఎగరేసుకు పోయిన రఘురామ

- టిక్కెట్ కేటాయిస్తూ చంద్రబాబు నిర్ణయం
- బాబు నిర్ణయంపై ఉండిలో టిడిపి శ్రేణుల నిరసన



**భీమవరం, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

టీడీపీలో చేరిన రఘురామకృష్ణం రాజుకు టికెట్ ఖరారు అయ్యింది. చంద్రబాబు ఆయనకు ఉండి నియోజకవర్గాన్ని కేటాయించారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే చంద్రబాబు నిర్ణయంపై ఆగ్రహంగా ఉన్నారు. ఎంపీగా గెలిచి.. ఐదేళ్లపాటు వైసీపీకి దూరంగా ఉంటూ వచ్చిన ఆయన శుక్రవారం నాడు తెలుగుదేశం పార్టీలో చేరారు. చంద్రబాబు సమక్షంలో ఆయన టీడీపీ కండువా కప్పుకున్నారు. తొలుత ఆయన ఎంపీగా పోటీ చేస్తారని భావించినా.. వీలు కాకపోవడంతో టీడీపీ నుంచి ఉండి ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సిద్ధమయ్యారు. ఇదిలాఉంటే.. ఉండి నియోజకవర్గానికి తొలుత రామరాజు పేరును టిడిపి ప్రకటించింది. తాజాగా సమీకరణల నేపథ్యంలో ఆ టికెట్‌ను రామరాజుకు కాదని.. రఘురామకృష్ణం రాజుకు ప్రకటించింది టీడీపీ అధిష్టానం. 2019లో రఘురామకృష్ణం రాజు వైసీపీ నుంచి నరసపురం ఎంపీగా పోటీ చేసి గెలుపొందారు. ఆ తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో వైసీపీకి దూరంగా ఉంటూ వచ్చారు. ఏకంగా సొంత పార్టీ అధిష్టానంపైనే అనేక విమర్శలు, ఆరోపణలు చేశారు. దాంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేసింది వైసీపీ అధిష్టానం. అయినప్పటికీ.. అటు పార్టీకి రాజీనామా చేయకుండా.. ఇటు వేరే పార్టీలో చేరకుండా ఉంటూ వచ్చారు. మరికొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరుగనుండటం.. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవడంతో రఘురామకృష్ణం రాజు వైసీపీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం నాడు టీడీపీలో చేరారు. వైసీపీ రెబల్ ఎంపీ రఘురామకు ఉండి నుండి టికెట్ కేటాయించటంతో టీడీపీలో అసమ్మతి సెగ రగిలింది. తనను కాదని రఘురామకు టికెట్ కేటాయించటంపై సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ కార్యకర్తలు చంద్రబాబు కాన్వాయ్ ని అడ్డుకొని నిరసన తెలియజేసారు .మంతెన రామరాజుకే టికెట్ కేటాయించాలని ఆందోళనకు దిగారు. రఘురామకు టికెట్ ఇవ్వటాన్ని సహించేది లేదని మండిపడ్డారు. మంతెన రామరాజును చంద్రబాబు నిండా ముంచారని అంటున్నారు ఆయన అనుచరులు. పార్టీలో చేరిన రఘురామకు 24గంటలు కూడా గడవక ముందే టికెట్ ఇచ్చి పార్టీని నమ్ముకొని ఉన్న మంతెనకు తీవ్ర అన్యాయం చేసారని మండిపడుతున్నారు కార్యకర్తలు.టీడీపీ నాయకులకు కాకుండా తన సొంత మనుషులకు,జనసేన, బీజేపీ నాయకులకే చంద్రబాబు టికెట్ ఇచ్చారని ఆరోపిస్తున్నారు. రఘురామకు టికెట్ అనౌన్స్ చేసిన వెంటనే నిరసన సెగ రాజుకున్న నేపథ్యంలో చంద్రబాబు పునరాలోచిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

## హత్యకేసు నిందితుడికి టిక్కెట్ ఎలా ఇస్తారు

**బిజెపి దగా చేస్తున్నా ఎందుకు పట్టుకుని వేలాడుతున్నారు**

**ముస్లింలను మోసం చేసిన .జగన్, చంద్రబాబు**

**కడప ప్రచారంలో పిసిసి చీఫ్ షర్మిల**

**కడప, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

వివేకా హత్య కేసులో నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి సీఎం జగన్ టికెట్ ఎలా ఇస్తారని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. కడపలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆమె పెద్దదర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మాట్లాడారు. వివేకా కేసులో అవినాశ్‌ను సీబీఐ నిందితుడిగా తేల్చిందన్నారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారో చెప్పాలని కోరారు. హత్య రాజకీయాలను ప్రోత్సహించే వారికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సీబీఐ నిందితుడిగా ఉన్న అవినాష్ రెడ్డికి మళ్లీ ఎలా టిక్కెట్ ఇచ్చారని ప్రశ్నించారు. బాబాయి హత్య విషయంలో జగన్ ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. సీబీఐ విచారణ ఎందుకు వద్దన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. నేరం చేయకపోతే విచారణకు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆక్షేపించారు. హత్యా రాజకీయాలు ప్రోత్సహించే వారికి బుద్ధి చెప్పాలని కోరారు. కడప ప్రజలకు అందుబాటులో ఉంటా.. వైఎస్సార్ లాగా సేవ చేస్తా అని వైఎస్ షర్మిల స్పష్టం చేశారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు ఇచ్చిన జగన్.. ఒక్కటైనా నెరవేర్చారా?. ముస్లింల పక్షాన నిలబడేది కాంగ్రెస్ మాత్రమే. స్థానిక ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ ఎ÷–లాంట్‌పై మాట్లాడలేదు. కడప ప్రజలకు నేను ఎప్పుడూ అందుబాటులో ఉంటా. వైఎస్సార్‌లా సేవ చేస్తానని షర్మిల అన్నారు.జగన్మోహన్ రెడ్డి బీజేపీకి బానిస షర్మిల అన్నారు. గోద్రాలో దాడులు జరిగితే జగన్ నోరు విప్పలేదని మండిపడ్డారు. బీజేపీ అంటేనే గిట్టని వైఎస్సార్ కు బీజేపీకి బానిస అయిన జగన్ వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు. ముస్లింలకు ఎన్నో వాగ్దానాలు చేసిన జగన్ వారిని దారుణంగా మోసం చేశారని ఆక్షేపించారు. ఇమామ్ లకు రూ.15 వేలు వేతనం, ముస్లిం బ్యాంక్, చనిపోతే రూ.5 లక్షల బీమా వంటి ఎన్నో హామీలు ఇచ్చిన జగన్ అధికారంలోకి రాగానే వాటిని విస్మరించారని ఆరోపించారు. చంద్రబాబు, జగన్ ఇద్దరు ముస్లింల పక్షాన లేరన్న షర్మిల.. కాంగ్రెస్ మాత్రమే ముస్లింలకు భరోసా ఇస్తుందని స్పష్టం చేశారు. బీజేపీ రాష్ట్రానికి ఏం చేసిందని వీళ్లు బానిసలు అయ్యారు. విభజన హామీలు ఒక్కటీ బీజేపీ నెరవేర్చలేదు, హోదాపై బీజేపీ మోసం చేసింది. వైఎస్సార్ బతికి ఉంటే కడప స్టీల్ ఎప్పుడో పూర్తి అయ్యేది. కడప స్టీల్ ను శంకుస్థాపన ప్రాజెక్ట్ గా మార్చారు. మూడు సార్లు శంకుస్థాపన చేసి ఎంపీలు నిద్రపోతున్నారు. ప్రస్తుత ఎంపీ అవినాష్ రెడ్డి ఒక్క రోజు కూడా కడప స్టీల్ గురించి మాట్లాడలేదు. కడప - బెంగళూర్ రైల్వే లైన్ వైఎస్సార్ ఆశయం. కానీ ఆ లైన్ ను జగన్ వద్దన్నారు.

## సిబిఐకి అనుమతిపై కోర్టులో కవిత సవాల్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

భారాస ఎమ్మెల్సీ కవిత దిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం కేసులో సీబీఐ విచారణకు అనుమతివ్వడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ వేశారు. ఈ మేరకు కవిత తరపు న్యాయవాది నితీష్ రాణా కోర్టులో మెన్షన్ చేశారు. ఆమెను సీబీఐ ప్రశ్నించే అంశంపై విచారణ చేపట్టాలని కోరారు. ఈ పిటిషన్‌పై కౌంటర్ దాఖలుకు సీబీఐ సమయం కోరింది. దీంతో ఈ నెల 10 వరకు సమయం ఇచ్చినట్లు కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈ నెల 10న చేపట్టనున్నట్లు న్యాయమూర్తి తెలిపారు. కస్టడీలో ఉన్న కవితను ప్రశ్నించేందుకు సీబీఐకి శుక్రవారం అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation
ఆదివారం । ఏప్రిల్ । 7 । 2024



# వివేకా హంతకులు దర్జాగా ఉన్నారు

- వ్యవస్థలు ఏమీ చేయలేక పోతున్నాయ్
- హంతకులు చట్టసభలకు వెళ్లొద్దన్నదే లక్ష్యం
- షర్మిల రాజకీయంగా ఎదగకుండా కుట్రలు
- హైదరాబాద్‌లో సునీత పవర్ పాయింట్ ప్రజెంటేషన్

హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

వైఎస్ వివేకాను హత్య చేసిన వారు దర్జాగా బయట తిరుగుతుంటే.. వ్యవస్థలు ఏమీ చేయలేకపోతున్నాయని ఆయన కుమార్తె డాక్టర్ సునీత ఆవేదన వ్యక్తం చేశారు. హంతకులు అధికారంలో ఉంటే ఎప్పటికీ న్యాయం జరగదన్నారు. వైఎస్ వివేకా హత్యపై ఐదేళ్లుగా జరుగుతున్న పోరాటంలో ఎన్ని కష్టాలుంటాయో ఇప్పుడు అర్థమైందని చెప్పారు. ఎన్నికల వేళ వైఎస్ సునీతా రెడ్డి సంచలనానికి తెరలేపారు. వైఎస్ వివేకా హత్య కేసులో న్యాయం చేయాలంటూ 'జస్టిస్ ఫర్ వివేకా' పేరుతో ప్రజెంటేషన్ ఇచ్చారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో మీడియాతో మాట్లాడిన ఆమె.. వివేకానంద రెడ్డి హత్య ఒక రాజకీయ కుట్రగా అభివర్ణించారు. 2009 వైఎస్ఆర్ మరణం తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను కుట్రలో భాగంగా పేర్కొన్నారు. తనకు ఏ రాజకీయ పార్టీలతో సబంధం లేదని సునీత స్పష్టం చేశారు. తనకు కావాల్సిన న్యాయం కోసం పోరాటం చేస్తున్నానని అన్నారు. అందులో భాగంగానే రాజకీయ పార్టీలు, బ్యూరో క్రాట్స్‌ని కలిశానని, కలుస్తానని స్పష్టం చేశారు. ఎవరి పని వాళ్ళు చేస్తే తనకెలాంటి అభ్యంతరం లేదన్నారు. తనకు ఫేవర్ చేయాలని కూడా తాను కోరుకోవడం లేదన్నారు. వివేక కేసులో న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. తనకు చదువు, తెలివి, స్థోమత ఉన్నా ఏమీ చేయలేని నిస్సహాయ పరిస్థితి అని వివరించారు. అవినాష్ రెడ్డిని గెలవకుండా చేయడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. తన పోరాటం రాజకీయం కోసం కాదని.. న్యాయం కోసమని స్పష్టం చేశారు. 2009కి ముందు వైఎస్ఆర్, వివేకా ఎవరో ఒకరు కడప ఎంపీగా పోటీ చేశారు. వైఎస్ఆర్ చనిపోయిన సమయంలో జగన్ ఎంపీగా ఉన్నారు. పులివెందులలో ఎవరు పోటీ చేయాలనే అంశంపై చర్చ జరిగింది. చర్చలో వైఎస్ భాస్కర్ రెడ్డి పేరు ముందుకు వచ్చింది. ఆయన పోటీ చేయడాన్ని వివేకా అంగీకరించలేదు. షర్మిల లేదా విజయమ్మ పోటీ చేయాలని వివేకా చెప్పారు. ఈ సమయంలో వివేకాకు మంత్రి పదవి ఇవ్వాలని కాంగ్రెస్ నిర్ణయించింది. అయితే..దీనిని జగన్ వ్యతిరేకించారు. ఆ తర్వాత జగన్, విజయమ్మ కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బయటకు వచ్చారు. 2011 ఉప ఎన్నికలో జగన్, విజయమ్మ పోటీ చేశారు. ఆ తర్వాత జగన్‌తో ఉండాలని నిర్ణయించి వివేకా కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చారని అన్నారు. ఆ తర్వాత సీబీఐ కేసుల్లో జగన్ అరెస్టయి జైలులో ఉన్నారు. షర్మిల పార్టీని భుజాన వేసుకుని నడిపించింది. జగన్ వెంట వచ్చిన ఎంపీలు, ఎమ్మెల్యేల రాజీనామా తర్వాత వచ్చిన ఉప ఎన్నికల్లో షర్మిల ప్రచారం చేసి గెలిపించారు. ఉప ఎన్నికల్లో విజయం తర్వాత షర్మిలకు ఆదరణ వస్తోందని పక్కనపెట్టారు. 2014 ఎన్నికల్లో కడప నుంచి ఆమె పోటీ చేస్తారని అందరూ భావించారు. అయితే.. ఆ స్థానాన్ని అవినాష్ రెడ్డికి ఇవ్వాలని నిర్ణయించారు. ఇది వివేకాకు ఇష్టం లేదు. ఆ తర్వాత ఎమ్మెల్సీ ఎన్నికల్లో వివేకా ఓటమిపాలయ్యారు. అవినాష్ కుటుంబం వెన్నుపోటుతో ఆయన ఓటమిపాలైన విషయం స్పష్టమైంది. నా కుటుంబంలోని వారే వివేకాను హత్య చేశారని నేను మొదట నమ్మలేదు. వారిని సంపూర్ణంగా విశ్వసించడం నేను చేసిన పొరపాటు అని ఆమె అన్నారు. జగన్ జైల్లో ఉన్నప్పుడు పార్టీని అంతా తానై షర్మిల చూసుకుందన్నారు సునీత. 3,000 కిలోమీటర్ల పాదయాత్రను జగన్ కోసమే షర్మిల చేసిందని గుర్తు చేశారు. పార్టీ కోసం పనిచేసిన కుటుంబ సభ్యులు షర్మిల, వివేకాకు జగన్ అన్యాయం చేశారని ఆరోపించారు. జగన్ జైల్‌లో ఉన్న సమయంలో 2012 బై ఎలక్షన్లలో షర్మిల పోరాటంతోనే వైసీపీకి సీట్లు వచ్చాయని గుర్తు చేశారు. షర్మిల చరిష్మా చూసి అక్కసుతో ఆమెను దూరం పెట్టారని ఆరోపించారు. 2019 ఎలక్షన్‌లో షర్మిలకు కడప లేదా వైజాగ్ నుండి సీటు ఇస్తారని భావించారన్నారు. కానీ, షర్మిలకు ఎలాంటి సీటును జగన్ కేటాయించలేదన్నారు. 2024 ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోవాలి షర్మిల గెలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు సునీత. తమ కుటుంబంలో కడప ఎంపి సీట్ చాలా కీలకం అని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర రెడ్డి చనిపోయాక 2009 నుండి కుటుంబంలో విబేధాలు మొదలయ్యాయని అన్నారు. కడప ఎంపీ, పులివెందుల ఎమ్మెల్యే సీట్లలో తమ కుటుంబం నుండే పోటీ చేశారని సునీత పేర్కొన్నారు. 2009 ముందు వరకు ఎంపీగా వివేకా, ఎమ్మెల్యేగా వైఎస్ఆర్ పోటీ చేస్తూ వచ్చారన్నారు. సీబీఐ , కోర్టులలో న్యాయం జరగాలంటే ఆలస్యం అవుతుందని.. అందుకే ప్రజాక్షేత్రంలో పోరాటం చేస్తున్నానని చెప్పారు. అవినాష్ రెడ్డి లాంటి హంతకులు చట్టసభలకు వెళ్లొద్దు అన్నదే తన ధ్యేయం అని పేర్కొన్నారు. ఎంపీ ఎన్నికల్లో సానుభూతి కోసమే వివేకానంద రెడ్డిని హత్య చేశారంటూ సంచలన ఆరోపణలు చేశారు సునీత. 2019 ఎన్నికల్లో అవినాష్ గెలుపు కోసమే వివేకా ప్రచారం చేశాడని.. కానీ అవినాష్ వాళ్ళు చంపాలను కున్నారని సునీత ఆరోపించారు. రేపటి ఎన్నికల్లో అవినాష్ రెడ్డి ఓడిపోయినా కూడా తన పోరాటం కొనసాగుతుందని సునీత స్పష్టం చేశారు.

## వైసిపికి షాక్ ఇచ్చిన ఎమ్మెల్యే బాబు

**కాంగ్రెస్‌లో చేరిక....అదే బాటలో యామినీ బాల**

కడప, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న క్రమంలో పార్టీ ఫిరాయింపులు ఊపందుకున్నాయి. ముఖ్యంగా అభ్యర్థుల జాబితా ప్రకటన విషయంలో, ప్రచారం విషయంలో దూకుడు ప్రదర్శిస్తున్న వైసీపీలో ఫిరాయింపులు కూడా గట్టిగానే జరుగుతున్నాయి. ఎన్నికల అభ్యర్థుల ప్రకటించిన తర్వాత వైసిపికి షాక్‌లు మీద షాక్‌లు తగులుతున్నాయి. ఇప్పటికే పలువురు సిట్టింగ్ ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడి పక్క పార్టీల్లో చేరగా తాజాగా మరో ఎమ్మెల్యే పార్టీకి గుడ్ బై చెప్పారు. పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ను గద్దె దించటమే లక్ష్యంగా పావులు కదుపుతున్న షర్మిల ఇప్పటికే పలువురు వైసీపీ కీలక నేతలను కాంగ్రెస్ లో చేర్చుకున్నారు. జగన్ కు బలమైన ఓట్ బ్యాంక్ గా ఉన్న ముస్లిమ్ మైనారిటీ, ఎస్సీ, ఎస్టీ సామాజికవర్గానికి చెందిన నాయకులను పార్టీలోకి చేర్చుకొని జగన్ విజయావకాశాలను దెబ్బ కొట్టాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. పూతలపట్టు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న ఎంఎస్ బాబు పార్టీని వీడటం చిత్తూరులో వైసీపీకి పెద్ద దెబ్బే అనే చెప్పాలి. అయితే బాబు బాటలోనే మాజీ ఎమ్మెల్యే యామినీ బాల కూడా రంగం సిద్ధం చేసుకున్నారు. ఉదయం పూతలపట్టు వైసీపీ ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆ పార్టీకి రాజీనామా చేశారు. ఇది జరిగిన గంటల్లోనే ఉమ్మడి అనంతపురం జిల్లా సింగనమల మాజీ ఎమ్మెల్యే యామిని బాల వైసీపీకి రాజీనామా చేశారు.కొద్దికాలంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర అసంతప్తిగా ఆమె తాజాగా పార్టీకి రాజీనామా చేశారు. పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి త్వరలో భవిష్యత్ కార్యాచరణ చేపడతామని చెప్పారు. అయితే యామిని బాల కాంగ్రెస్ పార్టీలో చేరతారని.. వైఎస్ షర్మిల సమక్షంలో హస్తం పార్టీ కండువా కప్పుకుంటారని తెలుస్తోంది.

## నీళ్లపై అవగాహన లేకుండా ఉత్తమ్ మాటలు

హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

త్వరలో 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నా రంటూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో పెను సంచలనాన్ని రేపుతున్నాయి. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందంటూ మంత్రి అన్నారు. అయితే ఉత్తమ్ వ్యాఖ్యలపై మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య స్పందించారు. ప్రజలను భ్రమల్లో పెట్టాలని 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరతారని అంటున్నారని మండిపడ్డారు. నీళ్లకు, ఎమ్మెల్యేల చేరికకు ఏం సంబంధమని మాజీ మంత్రి ప్రశ్నించారు.శనివారం పొన్నాల మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్‌కు గోదావరి జలాలపై అవగాహన లేదని ఉత్తమ్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. అసెంబ్లీలో సాగునీటి ప్రాజెక్టులపై కేసీఆర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తే బాధ్యత లేకుండా పారిపోయింది ఎవరో తెలియదా? అని ప్రశ్నించారు. మంత్రుల మాటల్లో ఆవేశం, అవగాహన లోపం, అనుభవ రాహిత్యం ఉన్నాయన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి సొంత జిల్లాకు, సొంత ఊరికి వచ్చే ప్రాజెక్టు గురించి ఏనాడైనా మాట్లాడారా అని నిలదీశారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద సమస్య ఉంటే... అన్నారం, సుందిళ్ల ద్వారా ఎల్లంపల్లికి ఎందుకు ఎత్తిపోయలేదని అడిగారు. అన్నారం, సుందిళ్ల లోని నాలుగు టీఎంసీలు ఎత్తిపోయకుండా కిందకు ఎందుకు కిందకు వదిలారని మాజీ మంత్రి నిలదీశారు. తప్పుడు సమాచారంతో నీచ రాజకీయాలకు పాల్పడిన వారు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తుపాకుల గూడెం ద్వారా 48 టీఎంసీలు దిగువకు వదిలారన్నారు. దేవాదుల మోటార్లు నడిపి నీటిని ఎందుకు ఎత్తిపోయలేదని పొన్నా లక్ష్మయ్య ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రశ్నించారు.

## భారత్ ఎన్నికల్లో చైనా జోక్యం

- మైక్రోసాఫ్ట్ సంచలన ప్రకటన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

భారత్‌లో సార్వత్రిక ఎన్నికల వేళ మైక్రోసాఫ్ట్ కీలక ప్రకటన చేసింది. ఎన్నికల్లో చైనా అవాంతరాలు సృష్టించే అవకాశం ఉందని హెచ్చరించింది. భారత్ సహా అమెరికా, దక్షిణ కొరియా ఎన్నికల ప్రక్రియలో కూడా జోక్యం చేసుకునేందుకు ప్లాన్ చేస్తోందని పేర్కొంది. ఇందుకోసం కృత్రిమ మేధను (ఏఐ) అస్త్రంగా చేసుకోనుందంటూ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ (ఓతిఇఃసనీబనౌబి) తెలిపింది.ప్రజాస్వామ్యానికి జీవనాడులుగా భావించే ఎన్నికలకు ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు సిద్ధమవుతున్నాయి. దాదాపు 64 దేశాల్లో ఈ ఏడాది కొత్తగా ప్రభుత్వాలు కొలువుదీరనున్నాయి. ఈ నేపథ్యంలో మైక్రోసాఫ్ట్ ఈ హెచ్చరిక చేసింది. మైక్రోసాఫ్ట్ థ్రెట్ ఇంటెలిజెన్స్ టీమ్ ప్రకారం.. చైనా ప్రభుత్వ మద్దతు ఉన్న సైబర్ గ్రూప్‌లు ఈ ఏడాది జరగనున్న పలు దేశాల ఎన్నికలను ప్రభావితం చేయనున్నాయి. ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేసేందుకు డ్రాగన్ సోషల్ మీడియా వేదికగా ఏఐ జనరేటెడ్ కంటెంట్‌ను వాడనుందని మైక్రోసాఫ్ట్ టీమ్ పేర్కొంది. తన భౌగోళిక రాజకీయ ప్రయోజనాల నిమిత్తం ఉత్తర కొరియాతో కలిసి ఈ చర్యలకు పాల్పడనుందని ఆ సంస్థ థ్రెట్ అనాలసిస్ సెంటర్ జనరల్ మేనేజర్ క్లింట్ వాట్స్ బ్లాగ్ పోస్టు పెట్టారు. అలాగే ఓటర్ల మధ్య పలు అంశాల్లో విభజన తీసుకొచ్చి, యూఎస్ అధ్యక్ష ఎన్నికల ఫలితాలు తనకు అనుకూలంగా వచ్చేలా నకిలీ ఖాతాలను ఉపయోగిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా తన లక్ష్యాల సాధనకు ఏఐ వినియోగాన్ని పెంచిందని పేర్కొన్నారు. ఇటీవల ప్రధాని మోదీ, మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్ సమావేశమైన సంగతి తెలిసిందే. వారిద్దరూ ఏఐతో ఎదురవుతున్న సరికొత్త సవాళ్ల గురించి చర్చించారు. 'ఏఐ శక్తిమంతమైనదే. కానీ.. సరైన శిక్షణ లేకుండా దీన్ని అందిస్తే దుర్వినియోగం చేసే ప్రమాదం ఉంది. తప్పుడు వ్యక్తుల చేతుల్లో పడితే వక్రమార్గంలో పయనిస్తుంది. భారత్ లాంటి ప్రజాస్వామ్య దేశంలో డీప్‌ఫేక్‌ను ఎవరైనా వినియోగించొచ్చు. డీప్‌ఫేక్‌తో నా గొంతును కూడా అనుకరించారు' అని మోదీ వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. ఏఐ పెద్ద అవకాశమని.. అయితే సవాళ్లు ఉన్నాయని బిల్‌గేట్స్ హెచ్చరించారు.

## మా ఫోన్లూ ట్యాప్ అయ్యాయి

- మంత్రి జూపల్లి సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

తెలంగాణలోఫోన్ ట్యాపింగ్ కేసు రోజుకో మలుపు తిరుగుతున్న సంగతి తెలిసిందే. తమ ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయంటూ ఇప్పటికే పలువురు రాజకీయ నాయకులు మొర పెట్టుకున్నారు. ఇప్పుడు తాజాగా ఈ వ్యవహారంపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. తన ఫోన్‌తో పాటు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు కూడా ట్యాపింగ్‌కు గురైనట్లు వెల్లడించారు. గతంలో నా ఫోన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. నా ఫోన్ నుండి పొంగులేటికి ఫోన్ వెళ్లినట్లు, మాట్లాడినట్లు జరిగింది. దీనిపై గతంలో మేము ఫిర్యాదు చేశాము. మా దగ్గర ఉన్న ఆధారాలు దర్యాప్తు అధికారులకు ఇచ్చాము. ఫోన్‌లు ట్యాప్ చేశారు అనే దానికి ఇది ఉదాహరణ. ఈ అంశంలో ఎవరిని వదిలేది లేదని మంత్రి స్పష్టం చేశారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పైనా జూపల్లి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి కేవలం నాలుగు నెలలు అయిందని.. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉన్నారన్నారు. కేసీఆర్ చవట, దద్దమ్మ కాకపోతే ధనిక రాష్ట్రాన్ని ఎలా లక్షల కోట్ల అప్పులు చేశారని ప్రశ్నించారు. 2014 నుంచి మొన్నటి వరకు ఇచ్చిన హామీలు ఎందుకు అమలు కాలేదని ప్రశ్నించారు. నాలుగు వేల పెన్షన్లు ఇస్తామని హామీ ఇచ్చామని.. ఇవ్వబోతున్నామని వెల్లడించారు. తెలంగాణకు కేసీఆర్ చేసిన ద్రోహానికి వెయ్యి గజాల లోపల పాతి పెట్టాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పంట నష్టంపై మాట్లాడుతున్న కేసీఆర్ ఆనాడు ఎందుకు ఇవ్వలేదని నిలదీశారు. గతంలో కాంగ్రెస్ పంట నష్టం ఇచ్చిందని..కరువు వచ్చిన రైతులను ఆదుకుందని గుర్తుచేశారు. 'గద్దలాగా వాలుతాం అన్న నీవూ నీ కుటుంభం ఇప్పటికే గద్దల్లాగా తినేశారు. గతంలో కుర్చీ వేసుకొని చేయిస్తా అని చాల హామీలు ఇచ్చావ్. మళ్లీ కొత్తగా అదే పాట పడుతున్నావ్. పదేళ్లు సీఎంగా పని చేసిన నువ్వు పాలమూరుకు ఏమి చేసావో చెప్పు . మిషన్ భగీరథలో వేల కోట్ల కుంభకోణం జరిగిందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు.

## బిఆర్ఎస్‌లో ఇక ఎవరూ మిగలరు

**ఆ పార్టీ ఖేల్ ఖతం అన్న ఉత్తమ్**

హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

తెలంగాణలో బిఆర్ఎస్ ఖేల్ ఖతం అయ్యిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి షాకింగ్ న్యూస్ చెప్పారు. త్వరలో 25 మంది టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారని వెల్లడించారు. కేసీఆర్ అహంకరపూరిత వైఖరి వల్లే ఆ పార్టీకి ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. కరీంనగర్ పర్యటనలో కేసీఆర్ పిచ్చి పిచ్చిగా మాట్లాడారన్నారు. పదేళ్లలో ఇరిగేషన్ మీద లక్షల కోట్ల దోపిడీ చేశారన్నారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను బొంద పెడితే 104 మంది ఎమ్మెల్యేల నుంచి 39కి పడిపోయారని ఎద్దేవా చేశారు. కేసీఆర్‌కు తెలివి తక్కువ పొగరు ఎక్కువ అని ఉత్తమ్ ఎద్దేవా చేశారు. ఎక్కువ తక్కువ మాట్లాడితే ఎవ్వరూ పడరని ఉత్తమ్ పేర్కొన్నారు. 'ప్రపంచంలో నువ్వొక్కడివే మేధావివా?' అని కేసీఆర్‌ను నిలదీశారు. మేడిగడ్డ కుంగింది అన్నప్పుడు ఎడా పన్నావ్ అని ప్రశ్నించారు. 'మాకు అభివృద్ధి చేయడం తెలుసు.. నీకు కమిషన్లు తీసుకోవడం తెలుసు' అని ఉత్తమ్ విమర్శించారు. అయితే బీఆర్ఎస్ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లు గెలుచుకుంది. ఇక ఈ 39 మందిలో ఒకరు మరణించగా.. మరికొందరు ఇప్పటికే కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఇక ఇప్పుడు ఉత్తమ్ చెప్పినట్టుగా 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరితే ఇక కేసీఆర్ కుటుంబం మినహా దాదాపు కీలక నేతలెవరూ ఆ పార్టీలో లేనట్టేనని ఉత్తమ్ మాటలను బట్టి అర్థం అవుతోంది.

## కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీగణెశ్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభ్యర్థి పేరును కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. కంటోన్మెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా నారాయణ శ్రీ గణెళిష్ పేరును కాంగ్రెస్ హైకమాండ్ అధికారికంగా ప్రకటన చేసింది. ఈ మేరకు శనివారం ఏఐసీసీ జనరల్ సెక్రెటరీ కే.సీ వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. గణెళిష్ ఇటీవల బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన విషయం తెలిసిందే. కంటోన్మెంట్ అభ్యర్థిపై అనేక చర్చల అనంతరం చివరకు గణెళిష్ పేరునే కాంగ్రెస్ అధిష్టానం మొగ్గు చూపింది. సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతితో కంటోన్మెంట్ స్థానం ఖాళీ అయిన విషయం తెలిసిందే. గత ఎన్నికల్లో శ్రీగణెళిశ్ ఇక్కడి నుంచే పోటీచేసి ఓడిపోయారు.

## 400 సీట్లతో మళ్లీ అధికారం మాదే

- కాంగ్రెస్ హామీలను విస్మరించింది
- బిఆర్ఎస్ కనుమరుగు కావడం ఖాయం
- బిజెపి ఆవిర్భావ దినోత్సవంలో కిషన్ రెడ్డి



హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లతో కేంద్రంలో మళ్లీ అధికారంలోకి వస్తామని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో జెండా ఎగురవేసి మాట్లాడారు. రాష్ట్రంలో భారాస రోజురోజుకు కనుమరుగవుతోందన్నారు. హామీలను నెరవేర్చే స్థితిలో కాంగ్రెస్ లేదని విమర్శించారు. ఆ పార్టీ ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని చెప్పారు. తెలంగాణలో పదికి పైగా ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపాతోనే అభివృద్ధి సాధ్యమని కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ విశ్వ నాయకుడిగా గుర్తింపు పొందారు. ప్రపంచమంతా భారత్ వైపు చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణకు రాహుల్ గాంధీ ఆరు గ్యారంటీలు ఇచ్చి వంద రోజుల్లో చేసి తీరతామన్నారు. వాటిని అమలు చేయకుండా ఆయన తెలంగాణకు ఎలా వస్తారు. హామీలు అమలు చేయలేదు కానీ... పెద్ద పెద్ద ప్రకటనలు, సభలు పెడుతున్నారని కిషన్‌రెడ్డి విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ పతనం ప్రారంభమైందని కేంద్రమంత్రి హామీలను నెరవేర్చే స్థితిలో ఆ పార్టీ లేదని చెప్పారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన గ్యారంటీలను గాలికి వదిలేసిందని విమర్శించారు. గ్యారంటీలను అమలు చేయకుండా రాహుల్ గాంధీ తెలంగాణకు ఏమొహం పెట్టుకుని వస్తారని ప్రశ్నించారు. తెలంగాణలో ఆరు గ్యారంటీలను ఎక్కడ అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ హామీల అమలుపై లేదని విమర్శించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ రోజురోజుకు కనుమరుగవుతున్నదని చెప్పారు. తెలంగాణలో బీజేపీ బలమైన శక్తిగా ఎదుగుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# రైతు సమస్యలపై బిఆర్ఎస్ సమరభేరీ

- అన్నదాతలకు మద్దతుగా పోరుబాట
- కెసిఆర్ పిలుపుతో జిల్లాల్లో దీక్షలు
- సిరిసిల్లలో కెటిఆర్, సంగారెడ్డిలో హరీష్ దీక్ష

హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

రైతుల కోసం బీఆర్ఎస్ పోరుబాటపట్టింది. రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వ ఉదాసీన వైఖరిపై సమరభేరి మోగించింది. అన్నదాతలకు మద్దతుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కార్యకర్తలు దీక్షలు చేపట్టారు. సాగునీరు అందక, కరెంటు లేక లక్షలాది ఎకరాల్లో పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు ఎకరానికి రూ.25 వేలు ఇవ్వాలని, వరి, మక్కలకు క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వాలని, రైతులకు వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసా కింద ఎకరానికి రూ.15 వేలు ఇవ్వాలన్నారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిరిసిల్లాలో జరిగిన దీక్షలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన రైతు దీక్షలో ఎమ్మెల్యే హరీశ్ రావు పాల్గొన్నారు. నర్సంపేట పట్టణంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, ఎంపీ మాలోతు కవిత, వర్ధన్నపేట దీక్షలో మాజీ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్ పాల్గొన్నారు. అన్ని రకాల పంటలకు రూ.500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలోని అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన దీక్షకు మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, రైతులు, బీఆర్ఎస్ నేతలు హాజరయ్యారు. నల్లగొండ, నకిరేకల్‌లో మాజీ ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, చిరుమర్తి లింగయ్య పాల్గొన్నారు. జనగామ ఆర్టీసీ జరిగిన దీక్షలో ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం ఇవ్వాలని పల్లా రాజేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువన్నారు. సాగునీరు అందక వేల ఎకరాల్లో పంట ఎండిపోయి రైతులు అరిగోస పడుతున్నారని చెప్పారు. హామీ ప్రకారం వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలన్నారు. సాగునీరు అందక ఎండిపోయిన పంటలకు ఎకరాకు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 9న రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారని, అది ఇప్పటివరకు అమలు నోచుకోలేదని విమర్శించారు. నారాయణపేట మున్సిపల్ పార్క్ వద్ద జరిగిన దీక్షలో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చా లన్నారు. జనగామ జిల్లా పాలకుర్తిలో జరిగిన దీక్షలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గద్వాల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి దీక్షలో పాల్గొన్నారు.

# హైదరాబాద్ బిజెపి అభ్యర్థి మాధవీలతకు భద్రత

- వై ప్లస్ సెక్యూరి కల్పిస్తూ హోంశాఖ ఉత్తర్వులు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :



బీజేపీ తరపున పోటీచేస్తున్న హైదరాబాద్ అభ్యర్థి మాధవీలతకు భద్రత పెంచారు. హైదరాబాద్ అనేది ఎంత సెన్సిటీవ్ నియోజకవర్గమో అందరికీ తెలిసిన విషయమే. అందుకే అక్కడి నుంచి పోటీ చేస్తున్న కొంపెల్ల మాధవీలతకు హై సెక్యూరిటీ కల్పిస్తూ కేంద్ర హోంశాఖ నిర్ణయం తీసుకుంది. ఆమెకు వై ప్లస్ సెక్యూరిటీ కల్పిస్తూ.. కేంద్ర హోంశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ లోఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీపై మాధవీలత పోటీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వైఓ ప్లస్ సెక్యూరిటీలో భాగంగా మాధవీలతకు 11 మంది పోలీసు సిబ్బంది సెక్యూరిటీగా ఉంటారు. ఆరుగురు పర్సనల్ సెక్యూరిటీ ఆఫీసర్లు ఆమెకు ఎల్లప్పుడూ భద్రతగా ఉంటారు. మరో ఐదుగురు సాయుధులైన గార్డులు మాధవీలత ఇంటి వద్ద సెక్యూరిటీగా ఉండనున్నారు. పొలిటికల్ లీడర్స్, వ్యాపారవేత్తల భద్రతను దృష్టిలో ఉంచుకుని కేంద్రం సెక్యూరిటీ కల్పిస్తోన్న సంగతి తెలిసిందే. మాధవీలత ప్రముఖ విరించి ఆస్పత్రి చైర్ పర్సన్‌గా ఉన్నారు. ఈమె గత కొంతకాలంగా ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. హైదరాబాద్ యాకుత్‌పురాలోని సంతోశ్‌నగర్‌లో పుట్టి పెరిగిన మాధవీలత.. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఉన్నత చదువులు చదివారు. ఆర్టిస్ట్, ఫిలాసఫర్, భరతనాట్య నృత్యకారిణి, ఎంటప్రిన్యూర్ అయిన మాధవీలత.. విరించి గ్రూఫ్ ఫౌండర్ కొంపెల్ల విశ్వనాథ్‌ను 2001లో మ్యారేజ్ చేసుకున్నారు. ఈమె లతామా ఫౌండేషన్ ఛైర్‌పర్సన్‌గా కూడా పనిచేస్తున్నారు. గత 2 సంవత్సరాలుగా పాతబస్తీ వేదికగా గోశాలతో పాటు భారీ యజ్ఞశాల ఏర్పాటు చేసి.. హిందూ ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. పాతబస్తీలో ఇప్పటివరకు ఓటమి చూడని అసదుద్దీన్ ఓవైసీపై ఆమె పోటీ చేస్తున్నారు. ఈసారి ఆయన్ను ఓడించి తీరుతానని మాధవీలత గట్టిగా చెబుతున్నారు. ఈ నేపథ్యంలో సున్నితమైన పాతబస్తీలో ఆమె ప్రచారం, పర్యటనలు ఉండటంతో.. కేంద్రం వై ప్లస్ సెక్యూరిటీ కల్పించింది.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ






- గవర్నర్‌ను కలసి కోరిన బిజెపి బృందం
- సిబిఐకి అప్పగిస్తేనే దోషులు బయటపడతారు
- రేవంత్ సర్కార్ ఉదాసీనంగా ఉందన్న లక్ష్మణ్

హైదరాబాద్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై సిబిఐ విచారణ జరిపించాలని కోరుతూ రాష్ట్ర బీజేపీ తెలంగాణ గవర్నర్ రాధాకృష్ణన్‌ను కోరింది. ట్యాపింగ్ కేసు పూర్తి వివరాలతో ముఖ్య నాయకులంతా ఓ లేఖ రాశారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు పోలీస్ ఉన్నతాధికారులు అరెస్ట్ అయ్యారని లేఖలో నేతలు తెలిపారు. మరికొందరు పోలీసుల పై దర్యాప్తు కొనసాగుతున్నదని ..ఈ ట్యాపింగ్‌లో గత పాలకుల ప్రమేయం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయని గుర్తు చేశారు.ఈ కేసులో నిజనిజాలు వెలుగులోకి రావాలంటే సిబిఐ విచారణ జరపాలని గవర్నర్ ను అభ్యర్ధించింది. లేఖపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, ఎంపి లక్ష్మణ్ తో పాటు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంతకాలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కు ఎవరు పాల్పడినా వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనని అన్నారు. అందుకు సీబీఐకి ఈ కేసును అప్పగిస్తేనే అసలు దోషులు బయటపడతారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ చేయడం అత్యంత దారుణమని అన్నారు. ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకుని ఈ వ్యవహారం నడిచిందన్న వార్తలు కలవరపెడుతున్నాయన్నారు. సీబీఐకి ఈ కేసును అప్పగించినప్పుడే న్యాయం జరుగుతుందని కె. లక్షణ్ అన్నారు. ప్రభుత్వం కూడా సీబీఐకి అప్పగించి చిత్తశుద్ధిని నిరూపించు కోవాలన్నారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై టామ్ అండ్ జెర్రీ మాదిరి కాంగ్రెస్, బీఆర్ఎస్ కొట్టుకుంటు న్నాయని సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నారు. దేశ భద్రతకు భంగం కలిగించేలా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం సాగిందని, ఇందులో అసలు సూత్రధారులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. ప్రధాని మోదీ పదేండ్ల పాలన, అభివృద్ధిపై చర్చ జరగకుండా బీఆర్ఎస్, కాంగ్రెస్ కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం, ధరణి, ఫోన్ ట్యాపింగ్ లాంటి అంశాలతో ప్రతిరోజు పతాక శీర్షికల్లో వార్తలు వచ్చేలా రేవంత్ కుట్రలు చేస్తున్నారని అన్నారు. బీఆర్ఎస్ అవినీతిపై కాంగ్రెస్ అనేక ఆరోపణలు చేసిందని, కానీ చర్యలు మాత్రం తీసుకోవడం లేదని లక్ష్మణ్ మండిపడ్డారు. 'కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ దానిపై ఇప్పటి వరకు విచారణ జరిపించలేదు. ధరణి పోర్టల్ పై కమిటీ వేసి మసిపూసి మారేడుకాయ చేశారు. మద్యం విక్రయాలు, విద్యుత్ కొనుగోళ్లలోనూ అవినీతి జరిగింది. వాటిపైనా విచారణ జరిపించడం లేదని ఫైర్ అయ్యారు. 2018అసెంబ్లీ ఎన్నికలు, 2019 పార్లమెంట్ ఎన్నికలు, దుబ్బాక, మునుగోడు బై ఎలక్షన్లలోనూ ఫోన్ ట్యాపింగ్ జరిగినట్టు ఆరోపణలు వస్తున్నాయి. ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిందే ఫోన్ ట్యాపింగ్ వల్ల. ఇవన్నీ తెలిసి కూడా ఎందుకు ఉపేక్షిస్తున్నారో.. రేవంత్ సర్కార్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# కెసిఆర్ రావడంతో మంత్రులకు నిద్రపట్టడం లేదు







- రైతుల సమస్యలపై అడిగితే ఎదురుదాడులా
- రైతులకు ఇచ్చిన హామీలను ఎగనామం పెడతారా
- ఐదేళ్ల తరవాత ఇక మీరంతా ఇంటికి పోవడం ఖాయం
- అటు సూర్యుటు ఇటు పొడిచినా అధికారం కల్ల
- ఎమ్మెల్యేలను చేర్చుకుంటామని ఉత్తమ్ ప్రగల్భాలు
- జహీరాబాద్ సన్నాహక సభలో హరీష్ రావు విమర్శలు

సంగారెడ్డి, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :

కేసీఆర్ ప్రజల్లోకి వెళ్తే మంత్రులకు నిద్ర పట్టడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. జహీరాబాద్ లో పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశంలో శనివారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై మంత్రులు చేసిన వ్యాఖ్యలపై ఆయన తిప్పికొట్టారు. మంత్రులు తమకు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని.. రైతుల సమస్యల గురించి కేసీఆర్ మాట్లాడితే అమాత్యులు ఆయన్ను తిడుతున్నారని మండిపడ్డారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అంటున్నారని.. ఆయనకు సిగ్గు ఉందా.? అంటూ నిలదీశారు. రాహుల్ గాంధీ తన మేనిఫెస్టోలో ఇతర పార్టీ వాళ్లను పార్టీలోకి తీసుకోవద్దని పెడతారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ మంత్రులు మాత్రం ఇతర పార్టీల నుంచి తమ పార్టీలోకి తీసుకుంటామని అంటున్నారంటూ సెటైర్లు వేశారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల తర్వాత అటు సూర్యుడు ఇటు పొడిచినా మళ్లీ అధికారంలోకి రాదని హరీష్ రావు జోస్యం చెప్పారు. 'మీరు ఎన్ని చేస్తారో చేయండి. కానీ గుర్తు పెట్టుకోండి. మేము వడ్డీతో సహా మీకు తిరిగి ఇస్తాం.' అని హెచ్చరించారు. మీరు ఎన్ని చేసినా ఇచ్చిన హామీలన్నీ అమలు చేసే వరకూ మిమ్మల్ని వదిలిపెట్టమని.. వెంట పడతామని అన్నారు. లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోయినా ఈ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదన్నారు. '200 మంది ఆత్మహత్య చేసుకుంటే కాంగ్రెస్ నేతలకు పరామర్శించడానికి సమయం లేదు. కేసీఆర్ హయాంలో పుట్ల కొద్దీ ధాన్యం పండితే.. కాంగ్రెస్ హయాంలో పుట్టెడు కష్టాలు ఎదురవుతున్నాయన్నారు. రైతులకు రుణమాఫీ చేయలేదు. ఎకరానికి రూ.15 వేల ఆర్థిక సాయం చేయలేదు. పంటకు మద్దతు ధర ఇవ్వలేదు. కాంగ్రెస్ వంద రోజుల పాలనలో ఒక్క హామీ నెరవేర్చలేదు. కేంద్రంలో ఉన్న బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే రైతులకు సహాయం చేయాలి. కేసీఆర్ కాలు పెట్టగానే బీజేపీ కళ్లు తెరిచి దీక్షలు చేస్తున్నారు. పంట ఎండిపోయిన రైతులకు వెంటనే ఎకరానికి రూ.25 వేల నష్ట పరిహారం ఇవ్వాలి. కాంగ్రెస్ నేతలు చిల్లర, బోగస్ మాటలు పక్కన పెట్టి రైతుల్ని ఆదుకోవాలి.' అని డిమాండ్ చేశారు. 'అసెంబ్లీ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ ఊపు తగ్గింది. వంద రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పి.. ఇప్పుడు ఎన్నికల కోడ్ అడ్డం పెట్టుకుంటున్నారు. రూ.2 లక్షల రుణమాఫీ, వడ్లకు, మక్కలకు రూ.500 బోనస్, రూ.4 వేల పింఛన్, రైతుబంధు రూ.15 వేలు, మహిళలకు రూ.2,500, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం, రూ.4 వేల నిరుద్యోగ భృతి, ఆడపిల్లలకు ఉచిత స్కూటీ అందిన వాళ్లే కాంగ్రెస్ కు ఓటెయ్యండి. అందని వాళ్లు బీఆర్ఎస్ కు ఓటెయ్యండి. ప్రశ్నించే గొంతుకను గెలిపించాలి.' అంటూ హరీష్ రావు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో అరచేతిలో వైకుంఠం చూపించారని విమర్శించారు. కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మడం లేదని బాండ్ పేపర్లు రాసి ఇచ్చి మరీ ప్రజలను మోసం చేశారన్నారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని, రెండు లక్షలు రుణమాఫీ చేస్తామన్నారని కానీ ఏ ఒక్కటీ చేయలేదన్నారు. రుణమాఫీ అయి ఉంటే కాంగ్రెస్ కు ఓటు వేయమని, కాకపోతే బీఆర్ఎస్ కు ఓటు వేయమని కోరారు హరీష్ రావు. కాంగ్రెస్ వచ్చింది కేసీఆర్ కిట్ బంద్ అయ్యిందని తెలిపారు. రైతులకు సాగునీరు, రైతు బంధు రావడంలేదని విమర్శించారు. బీబీ పాటిల్ బీఆర్ఎస్ లీడర్లను కొంటున్నారని ఆరోపించారు.

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆదివారం । ఏప్రిల్ । 7 । 2024



# దేశ ప్రజాస్వామ్యానికి తీవ్ర ముప్పు

- 370 సీట్ల లక్ష్యం కోసం విపక్షాలకు బెదరింపులు
- రాజ్యాంగాన్ని మార్చేందుకు మోడీ కుట్రలు
- జైపూర్ ఎన్నికల ప్రచారంలో సోనియా విమర్శలు

**జైపూర్, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

దేశ గౌరవం, ప్రజాస్వామ్యానికి మోదీ తూట్లు పొడుస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ నిప్పులు చెరిగారు. లోక్‌సభ ఎన్నికల్లో సొంతంగా 370 సీట్లు గెలుచుకునేందుకు బీజేపీలో చేరాల్సిందిగా విపక్ష నేతలను బెదిరిస్తున్నారని ఆక్షేపించారు. దేశ రాజ్యాంగాన్ని మార్చేందుకు బీజేపీ సారథ్యంలోని కేంద్ర కుట్రలు పన్నుతోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి దేశం గట్టి గుణపాఠం చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా రాజస్థాన్‌లోని జైపూర్‌లో శనివారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో సోనియాగాంధీ మాట్లాడుతూ, తనను తాను ఒక గొప్పవ్యక్తిగా మోదీ భావించుకుంటూ దేశ గౌరవాన్ని, ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తున్నారని అన్నారు. బీజేపీలో చేరాలని విపక్ష నేతలను బెదిరి స్తున్నారని, ఈరోజు దేశ ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు జరుగుతున్నాయని, ఇదంతా నియంతృత్వమేనని, దానికి కలిసికట్టుగా గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ సీనియర్ నేత సచిన్ పైలట్ మాట్లాడుతూ, ఈసారి ఎన్నికలు ఎంతో నిర్ణయాత్మక ఎన్నికలని అన్నారు. రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలని చెప్పారు. రాజ్యాంగాన్ని బలహీనపరచడమే కేంద్ర ప్రభుత్వ విధానమని అన్నారు. రైతులకు కనీసమద్దతు ధర కల్పిస్తామని తొలిసారిగా మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ ఛత్తీస్‌గఢ్‌లో ప్రకటించారని, ఈ ఎన్నికలు అత్యంత కీలకమైన ఎన్నికలని అన్నారు. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, జార్ఖండ్ మాజీ సీఎం హేమంత్ సోరెన్‌లను ఈడీ అరెస్టు చేయడాన్ని పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ప్రస్తావిస్తూ, కేంద్రంలోని బీజేపీ హయాంలో విపక్షాలు దాడులకు గురవుతున్నాయని ఆరోపించారు. ప్రతి రాష్ట్రంలోనూ నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పతాక స్థాయికి చేరుకున్నాయని, రైతులు, పేదల గోడు వినే నాథుడే లేడని ఆక్షేపించారు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోకు 'న్యాయ్ పాత్ర' అనే పేరు పెట్టిందని, ఇది ఎంతమాత్రం ఎన్నికల తర్వాత మరిచిపోయే ప్రకటనల జాబితా ఎంతమాత్రం కాదని, న్యాయం కావాలని కోరుకుంటున్న దేశప్రజల వాణి అని అన్నారు.





# జగనాసురుడిని అంతమొందించడమే లక్ష్యం









- ఇసుకాసురుడిని సంహరించేందుకు కలసి రావాలి
- రావణుడి అంతం కోసమే కలసికట్టుగా పోరాడుతున్నాం
- కేంద్రంలో మళ్లీ ఎన్డీఎదే అధికారం
- రాష్ట్ర అభివృద్ధి కోసమే బిజెపితో పొత్తులు
- పల్నాడు జగనళం సభలో చందరబాబు వెల్లడి
- లావు శ్రీకృష్ణదేవరాయులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు

**పల్నాడు, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**

రాష్ట్రంలో రావణాసురుడిని అంతం చేసేందుకే బీజేపీతో కలిసి ముందుకెళ్తు న్నామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీని సీఎం జగన్ భ్రష్టు పట్టించారని మండిపడ్డారు. జగన్ రాజకీయం అంటే అరాచకం.. దోచుకోవడం.. దాచుకోవడమేనని మండిపడ్డారు. 'ప్రజాగళం' యాత్రలో భాగంగా శనివారం గుంటూరు జిల్లాలోని పెదకూరపాడులో భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్ర విమర్శలు గుప్పించారు. చంద్రబాబు నాయుడు కు తెలుగు తమ్ముళ్లు బ్రహ్మరథం పట్టారు. ఈ సభలో ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయులు కూడా పాల్గొన్నారు. జగన్ అనాలోచిత చర్యలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్రంలో మళ్లీ వచ్చేది ఎన్డీఏ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో మళ్లీ బీజేపీ వస్తుంది కాబట్టే.. ఆ పార్టీతో కలిశానని చంద్రబాబు స్పష్టం చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కలిసింది తమ కోసం కాదని రాష్ట్రం క్షేమం కోసమని చెప్పారు. రావణాసురుడిని చంపేందుకు వానర సైన్యమంతా కలిసిందని ఆక్షేపించారు. రాముడు దేవుడు అయినప్పటికీ వానరులతో కలిసి పోరాడారని చెప్పారు. వైసీపీ దోపిడీ దొంగలు కృష్ణా నది మీదనే రోడ్డు వేశారని విరుచుకుపడ్డారు. ఇసుకాసురుడిని అంతం చేసి పేదలకు ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తామని తెలిపారు. ఆనాడు తాను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్‌వన్‌గా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కేంద్రం సహకారం అవసరమన్న సదుద్దేశంతో భాజపాతో పొత్తు పెట్టుకున్నామని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఈ ఐదేళ్లలో రాష్ట్రంలో అనేక అరాచకాలు జరిగాయి. ముస్లింలపై అనేక దాడులు జరిగాయి. ముస్లిం మహిళలు, బాలికలను వైకాపా నేతలు వేధించారు. ముస్లింలకు 4శాతం రిజర్వేషన్లు అలాగే ఉంటాయని హామీ ఇస్తున్నా. 2014లోనూ భాజపాతో తెదేపా కలిసే ఉంది. 2014-2019 మధ్య ముస్లింలకు ఏమైనా అన్యాయం జరిగిందా? రాష్ట్రంలో ముస్లింల రక్షణకు నేను హామీ ఇస్తున్నా. జాబు కావాలంటే చంద్రబాబు మళ్లీ రావాలి. గంజాయి కావాలంటే జగన్ ఉండాలి. ఏపీ నుంచి ఎంతోమంది అమెరికాకు వెళ్లారు. తెలుగువాళ్లు అమెరికా వెళ్లేలా ఫౌండేషన్ వేసింది ఎవరు? పోలవరం ప్రాజెక్టును నేనే 72 శాతం పూర్తి చేశాను. ఈ ఐదేళ్లలో పోలవరం మిగతా పనులు ఏమాత్రం చేయలేదు. యువత కంటే నా ఆలోచనలు 20 ఏళ్లు ముందుంటాయి. ఆనాడు నేను చేసిన కృషితో ఇవాళ హైదరాబాద్ నంబర్ వన్‌గా ఉంది. తెదేపా అధికారంలోకి రాగానే 20 లక్షల ఉద్యోగాలు ఇప్పిస్తా. తెదేపా గెలిస్తే.. పెదకూరపాడులో ఐటీపార్కు ఏర్పాటుచేస్తా అని చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగుపడాలంటే ఎన్డీయేను గెలిపించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. సంపద సృష్టించి అందరికీ పంచే పార్టీ తెదేపా. కొరియా నుంచి ఏపీకి కియా సంస్థ తీసుకొచ్చా. అమరరాజా కంపెనీని వేధిస్తే అది తెలంగాణకు వెళ్లిపోయింది. తెదేపా అమలుచేసే సూపర్ సిక్స్‌తో మీ జీవితాలు మారతాయి. తల్లికి వందనం కింద మహిళలకు ఏడాదికి రూ.15వేలు ఇస్తాం. కుటుంబంలో ఎంతమంది ఉన్నా.. అందరికీ ఈ పథకం వర్తింపజేస్తాం. పేదలకు ఏడాదికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తాం. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణసౌకర్యం కల్పిస్తాం. ప్రతీ ఇంటికీ నల్లా ద్వారా మంచినీరు సరఫరా చేస్తాం. జగన్ రూ.10 ఇచ్చి రూ.100 తీసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీలో జగన్ శవరాజకీయాలు చేస్తున్నారు. ఇంతమంది సచివాలయ ఉద్యోగులు పింఛన్లు ఇవ్వలేరా?ఎన్డీయే గెలిస్తే.. రూ.4వేల పింఛన్ ఇస్తాం అని చంద్రబాబు అన్నారు. తల్లి కాంగ్రెస్, పిల్ల కాంగ్రెస్ కలిసి కొత్త నాటకం ఆడుతున్నాయి. కుమారుడికి ఏపీ, కుమార్తెకు తెలంగాణ రాసిచ్చానని ఒక తల్లి చెప్పారు. ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకే న్యాయం చేయలేదు. రాష్ట్రానికి ఏం చేస్తారు. పిల్ల కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లు చీల్చాలని తల్లి కాంగ్రెస్ నాటకం ఆడుతోంది. ఆడపిల్లకు అన్యాయం జరిగితే ఇంట్లో తేల్చుకోవాలి. ఎన్డీయేకు పడే ఓట్లు చీల్చాలని వాళ్లు నాటకం ఆడుతున్నారని చంద్రబాబు అన్నారు. ఇది గమనించాలని అన్నారు. శ్రీకృష్ణదేవరాయలను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. యువకుడైన రాయలు ఎంతో చురుకైన వ్యక్తని అన్నారు.

## చంద్రబాబు అంటే అబద్ధాలు..మోసాలు ..కుట్రలు

- 14 ఏళ్ల కాలంలో ఒక్క మంచి పనయినా చేశారా
- మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే రకం బాబు
- పేదల పక్షాన మంచి చేస్తున్న నాకు..చెడుకు మధ్య పోటీ
- హామీలు నెరవేర్చిన జగన్‌నే ఆశీర్వదించండి
- నెల్లూరు జిల్లాలో మేమంతా సిద్ధం సభలో జగన్ పిలుపు



**నెల్లూరు, ఏప్రిల్ 06 (పీపుల్స్ మోటివేషన్) :**


అబద్ధాలు, మోసం, కుట్రలన్నీ కలిపితే చంద్రబాబు అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. ఇది మంచికి, మోసానికి మధ్య జరుగుతున్న యుద్ధమని , మీరంతా సిద్ధామా అని సిఎం జగన్ అన్నారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 9వ రోజు శనివారం సాయంత్రం నెల్లూరు జిల్లా కావలి నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ.. మోసం చేయడమే అలవాటుగా పెట్టుకున్న చంద్రబాబుకు, ప్రజలకు మధ్య యుద్ధం అని, పెత్తందార్ల పక్షాన చంద్రబాబు ఉంటే, పేదల పక్షాన మీ బిడ్డ జగన్ ఉన్నాడని తెలిపారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. మోసం, అబద్ధాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని అన్నారు. కావలిలో జన ప్రభంజనం కనిపిస్తోందని చెప్పారు. మోసగాళ్ల కూటమికి వ్యతిరేకంగా ఈ జిల్లా సిద్ధమంటోందని అన్నారు. విపక్షాల కుట్రలు, కుతంత్రాలు చేధించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ ఎన్నికలు మోసం చేసే చంద్రబాబు, ప్రజలకు మధ్య యుద్ధమని జగన్ అన్నారు. ఈ యుద్ధంలో తాను ఎప్పుడూ ప్రజల పక్షమేనని స్పష్టం చేశారు. మోసగాళ్లంతా చంద్రబాబు పక్షమేనని పేర్కొన్నారు. సినిమా విలన్ క్యారెక్టర్లు అన్నీ కలిపితే చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. మోసం, అబద్ధాలు, వెన్నుపోటు, కుట్రలు కలిపితే చంద్రబాబు అని విమర్శించారు. విశ్వసనీయత, ధర్మాన్ని గెలిపించేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. పేదలకు చంద్రబాబు చేసిన ఒక్క మంచి పనిచెప్పాలని జగన్ సవాలు విసిరారు. చంద్రబాబు పేరు చెబితే ఒక్క పథకమైనా గుర్తొస్తుందా? అని నాలుగు నెలలుగా ప్రశ్నిస్తున్నానని జగన్ తెలిపారు. వీటికి చంద్రబాబు సమాధానం చెప్పడం లేదని చెప్పారు. చంద్రబాబు మూడుసార్లు రంగు రంగుల మేనిఫెస్టో చూపించారని విమర్శించారు. ఒక్కసారైనా హామీలు అమలు చేశానని చెప్పారా? అని ప్రశ్నించారు. ఎన్నికల తర్వాత చంద్రబాబు మేనిఫెస్టోను పట్టించుకోరని విమర్శించారు. మేనిఫెస్టో చూపించే దమ్ము, ధైర్యం ఉందా అని చంద్రబాబును ప్రశ్నించారు. మేనిఫెస్టోల కనీసం 10 శాతమైనా అమలు చేశారా అని నిలదీశారు. చంద్రబాబు ఈ ప్రశ్నలకు ఎప్పటికీ సమాధానం చెప్పలేదని విమర్శించారు.ప్రజలతో చంద్రబాబుది అతకని బంధం అని జగన్ అన్నారు. 14 ఏండ్లు ముఖ్యమంత్రిగా చేసిన చంద్రబాబు మార్క్ ఏంటి అని ప్రశ్నించారు. మోసాలు, వెన్నుపోట్లతో చంద్రబాబు 14 ఏండ్లు సీఎంగా ఉన్నారని విమర్శించారు. ఇప్పటికీ చేసిన పనులు చెప్పుకునే దమ్ము చంద్రబాబుకు లేదని అన్నారు. మంచి చేసి ఉంటే 3 పార్టీలతో పొత్తు ఎందుకు అని ప్రశ్నించారు. అందరి ప్రయోజనాలు రక్షించు కునేందుకు, మంచిని కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?. ఈ యుద్ధంలో నేను ఎప్పుడూ పేదల పక్షమే. మోసగాళ్లంతా కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నారు. మంచి చేసిన మనకు మద్దతిచ్చేందుకు మీరంతా సిద్ధమా?. మరో 5 వారాల్లోనే ఎన్నికలు జరగబోతున్నాయి. పేదల భవిష్యత్‌ను నిర్ణయించేది ఈ ఎన్నికలే. మీ బిడ్డ హయాంలో ప్రతి ఇంటికి మంచి జరిగింది. జరిగిన మంచి కొనసాగించేందుకు మీరంతా సిద్ధమా?' అంటూ ప్రజలను ఉద్దేశించి అన్నారు. 14 ఏళ్లు సిఎంగా చేశానని చెప్పుకుంటున్న చంద్రబాబు పేరు చెప్తే ఒక పథకం కూడా గుర్తుకురాదు. బాబు పేరు చెప్తే పేదలకు చేసిన మంచి ఒక్కటి లేదు. మ్యానిఫెస్టో కాపీలు చూపించే దమ్ము, ధైర్యం చంద్రబాబుకు ఉందా అని ప్రశ్నించారు. 30 ఏళ్ల క్రితమే సీఎంగా చేసిన చంద్రబాబు.. నా గతాన్ని చూసి ఓటేయండి అని అడగలేరు. మ్యానిఫెస్టోలోని 10 శాతం హామీలైనా అమలు చేశానని చెప్పే ధైర్యం చంద్రబాబుకు ఉందా అంటూ సీఎం జగన్ ప్రశ్నించారు. ప్రజలకు సమాధానం చెప్పే ధైర్యం కూడా చంద్రబాబుకు లేదు. చంద్రబాబు అభివృద్ధి చేసి ఉంటే పొత్తు ఎందుకు?. ఎన్నికలొస్తే ప్రజలను మభ్యపెడుతూ ముందుకొస్తాడు. బెంజ్ కారు, బంగారం ఇస్తానంటూ మభ్య పెడతాడు. పేదవాడికి మంచిచేసానని ఏరోజైనా చంద్రబాబు చెప్పగలిగాడా?. నా ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేదు అంటూ దెప్పిపొడుపులు పొడిచారు. రూ.2 లక్షల 70వేల కోట్లు పేదల ఖాతాల్లో వేశాం. ఒక్కసారి ఆశీర్వదించినందుకే 58 నెలల పాటు సంక్షేమం అందించా. 99 శాతం హామీలు నెరవేర్చి మళ్లీ ఆశీస్సులు కోరుతున్నా. మీ జగన్ ఇంటించికి పౌరసేవలు డోర్ డెలివరీ చేయిస్తున్నాడు. చంద్రబాబును నమ్మడమంటే పులినోట్లో తలపెట్టడమే' అని సీఎం జగన్ ధ్వజమెత్తారు. 2014లో ఇదే కూటమి ఇంటింటికీ పంపించిన పాంప్లెట్ గుర్తుందా?. ముఖ్యమైన హామీలు అంటూ మోసపు మాటలు గుర్తున్నాయా?. రైతులకు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పొదుపు సంఘాల రుణమాఫీ చేస్తానన్నాడు చేశాడా?. ఆడబిడ్డ పుడితే రూ.25 వేలు డిపాజిట్ చేస్తానన్నాడు చేశాడా?. ప్రతి నగరంలో హైటెక్ సిటీ అన్నాడు.. నిర్మించాడా?. ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంగా భావించాం. 99 శాతం హామీలు నెరవేర్చి మళ్లీ మీ ముందుకు వచ్చా. మంచి జరిగి ఉంటే మీ బిడ్డకు మీరే తోడుగా నిలబడండి. మరో ఐదేళ్ల పాటు మంచి కొనసాగాలంటే మీరు తోడుగా ఉండాలి. ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేస్తేనే ఇంటింటి అభివృద్ధి జరుగుతుంది. ఇంటింటికి వెళ్లీ చంద్రబాబు చేసిన మోసాలు చెప్పండి. మళ్లీ మోసం చేసేందుకు బాబు కొత్త మేనిఫెస్టోతో వస్తున్నాడు. సూపర్ సిక్స్, సెవెన్ అంటున్నాడు.. నమ్మొద్దని సీఎం జగన్ చెప్పారు.

తెలుగు దినపత్రిక

పీపుల్స్ మోటివేషన్

People's Motivation


# గీతాంజలి మళ్లీ వచ్చింది.. మూవీ 11న విడుదల



2014లో కామెడీ అండ్ హార్రర్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన సూపర్ హిట్ చిత్రం 'గీతాంజలి'. భయపెడుతూనే ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించి బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమాకు కొనసాగింపుగా ప్రస్తుతం 'గీతాంజలి మళ్లీ వచ్చింది' అనే చిత్రం రానున్న విషయం తెలిసిందే. శివ తుర్లపాటి దర్శకత్వం వహిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని కోన ఫిల్మ్ కార్పొరేషన్, ఎంవీవీ సినిమా సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. టైటిల్ పాత్రను అంజలి పోషిస్తుండగా.. శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేశ్, అలీ తదితరులు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం ఏప్రిల్ 11 రంజాన్ కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఒక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ షూరు చేసింది చిత్రయూనిట్. ఈ క్రమంలోనే తాజాగా ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుంది. సెన్సార్ బోర్డు సభ్యులు ఈ సినిమాకు యు/ఏ సర్టిఫికేట్‌ను జారీ చేశారు. ఇక రన్‌టైం విషయానికి వస్తే.. ఈ మూవీ 2 గంటల 20 నిమిషాలు ఉన్నట్లు తెలుస్తుంది. కోన వెంకట్ కథ, స్క్రీన్ ప్లేను అందిస్తుండగా.. ప్రవీణ్ లక్కరాజు ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నాడు. గీతాంజలి' సినిమా ఎక్కడ ముగిసిందో.. అక్కడి నుంచే ఈ సీక్వెల్ మొదలవుతుందని టీజర్, ట్రైలర్‌లు చూస్తే అర్థమవుతుంది.



# పుష్ప-2 టీజర్ కోసం ప్లాన్





టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కాంపౌండ్ నుంచి వస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ సీక్వెల్ ప్రాజెక్ట్ పుష్ప.. ది రూల్. పుష్ప ది రైజ్‌కు కొనసాగింపుగా వస్తోన్న ఈ చిత్రంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి పుష్పరాజ్‌గా రెట్టింపు వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నట్టు ఇప్పటివరకు షేర్ చేసిన పోస్టర్లు, వీడియోలు చెబుతున్నాయి. ఇప్పటికే రాక్‌స్టార్ డీఎస్పీ అండ్ టీం మ్యూజిక్ సిట్టింగ్స్‌లో బిజీగా ఉన్నట్టు ఓ స్టిల్ బయటకు కూడా వచ్చింది. ఇన్‌స్టాగ్రామ్‌లో సుకుమార్, సునీల్, ఫహద్ ఫాసిల్, బ్రహ్మాజీతో కలిసి దిగిన ఫొటోను షేర్ చేస్తూ.. యావత్ దేశంతోపాటు బహుశా ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొంతమంది సినీ ప్రేమికులు ఎదురు చూస్తున్నందున.. మేము టీజర్ ద్వారా దాని కోసం ప్లాన్ చేస్తున్నాము. ఆ రోజు కోసం మీరు సిద్ధంగా ఉన్నారా ? అంటూ అనసూయ భరద్వాజ్ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫొటో ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. పుష్ప ఫ్రాంచైజీలో సునీల్ మంగళం శ్రీనుగా నటించగా.. అతడి భార్య మంగళం దాక్షాయణిగా నటించింది అనసూయ భరద్వాజ్. పుష్ప రాజ్ బాక్సాఫీస్‌ను షేక్ చేయడానికి మళ్లీ వస్తున్నాడు.. అంటూ మేకర్స్ లాంఛ్ చేసిన పోస్టర్ సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న పుష్ప ది రూల్ ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ చిత్రంలో కన్నడ భామ రష్మిక మందన్నా ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోండగా.. ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.


# బన్నీ సినిమాలో శ్రీముఖికి ఛాన్స్

టాలీవుడ్ స్టార్ యాంకర్ శ్రీముఖి బంపర్ ఆఫర్ కొట్టేసిందని టాక్. టీవీ రంగంలో యాంకర్‌గా క్షణం తీరిక లేకుండా గడుపుతూనే సినిమాల్లో అవకాశం దొరికినప్పడల్లా సెలెక్టివ్ క్యారెక్టర్స్ చేస్తూ మెప్పిస్తోంది. తాజాగా ఆమె మరో క్రేజీ ఆఫర్ కొట్టేసిందని వార్తలొస్తున్నాయి. పాన్ ఇండియా హీరో సినిమాలో అవకాశం దక్కించుకుందని ప్రస్తుతం టాలీవుడ్‌లో టాక్ నడుస్తోంది. అల్లు అర్జున్ అట్లీ కాంబోలో పాన్ ఇండియా సినిమా తెరకెక్కనుందని, బన్నీ పుట్టినరోజు సందర్భంగా ఏప్రిల్ 8న అధికారికంగా ప్రకటన వస్తుందని ప్రచారం జరుగుతుంది. ఈ పాజెక్ట్‌లో శ్రీముఖి నటించనున్నట్లు సమాచారం. ఇందులో బన్నీకి చె÷-లలెలిగా ఆమె కనిపించనుందని టాక్. ఇప్పటికే వీరిద్దరూ త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ?జులాయి'లో నటించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు మరోసారి వెండితెరపై కనిపించనున్నారని ప్రచారం గట్టిగా జరుగుతోంది.

# ఒకేసారి స్టార్ హీరోల పోటీ








## జూన్‌లో విడుదల కానున్న ముగ్గురి చిత్రాలు

బాక్సాఫీస్ వద్ద స్టార్ హీరోలు ఒకే నెలలో పోటీ పడితే ఎలా ఉంటుంది. మూవీ లవర్స్, అభిమానులకు మాత్రం పండగే అని చెప్పొచ్చు. అలాంటి విజువల్ ఫీస్ట్ త్వరలోనే ఉండబోతుందని కోలీవుడ్ సర్కిల్ సమాచారం. త్వరలోనే ముగ్గురు స్టార్ హీరోలు ఒకేసారి బరిలో దిగబోతున్నారని తాజా అప్‌డేట్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. విక్రమ్, ధనుష్, కమల్ హాసన్. ఈ ముగ్గురూ బ్యాక్ టు బ్యాక్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న వారే కావడం విశేషం. కాగా వీటిలో ఒకటి లెజెండరీ డైరెక్టర్ శంకర్ దర్శకత్వం వహిస్తున్న ఇండియన్ 2 కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని జూన్ 13 లేదా 14న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ఓ వార్త ఇప్పటికే ఆన్‌లైన్‌లో వైరల్ అవుతోంది. మరోవైపు విక్రమ్ నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కిస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవిక మోహనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని కూడా జూన్‌లో రిలీజ్ చేసేందుకు ఎ÷-లాన్ చేస్తున్నారని ఇన్‌సైడ్ టాక్. కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి ధనుష్ స్వీయ దర్శకత్వంలో నటిస్తున్న రాయన్ డీ50వ గా వస్తున్న ఈ చిత్రం నుంచి ధనుష్ గుండుతో మెడలో రుద్రాక్షమాల వేసుకొని కనిపిస్తున్న లుక్‌తోపాటు మరో లుక్ విడుదల చేయగా.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగ్రా నిలుస్తున్నాడు. ఈ మూవీని జూన్ 7న విడుదలకు సన్నాహాలు కొనసాగిస్తున్నారు. ఒకవేళ ఇదే నిజమైతే బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు చాలా ఆసక్తికరంగా మారనుందడంలో ఎలాంటి సందేహం లేదు.


Printed, Published and Owned by M.RAMESH, H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh State, and Printing at PSR Printers, No.87-569, Beside, Chenchureddy Apartment, Madhava nagar,Kurnool - 518002 District, Andhrapradesh, Published from H.No. H.No. 87/-569, Ground floor, Madhavanagar, Kurnool City, Kurnool - 518002, Andhrapradesh, Editor : M.RAMESH, Mob : 8008622746,E-mail : peoplesmotivation22@gmail.com